ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 15, డిసెంబర్ 2024 16 పేజీలు





## పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పేదోడి పిల్లలు, ధనవంతుల పిల్లల్లా చదవాలి
- 40 శాతం డైట్ చార్జీలు, 250 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఇందిరమ్మ ప్రభుత్వం
- 5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం

8వ పేజీలో...





# పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు తోడ్పడేలా..
# కామన్ డైట్

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

- త్వరలో మరో 6000 టీచర్ల భర్తీకి చర్యలు
- విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు
- 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచిన ప్రభుత్వం
- 5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం
- గురుకులాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపు
- బోనకల్ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఉప ముఖ్యమంత్రి





**బోనకల్, ప్రభాతవార్త, డిసెంబర్14**

రాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఉప ముఖ్యమంత్రి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన డిప్యూటీ సీఎంకు గురుకుల పాఠశాల

2వ పేజీలో...



# కాలుష్యంపై..
# కన్నెర్ర చేయాలి

## కార్బన్ వ్యర్థాల అనర్థంపై తక్షణ అధ్యయనం

- స్వచ్ఛ గాలి పీల్చడం పౌరుల ప్రాథమిక హక్కు
- పొల్యూషన్ తీవ్రత గుర్తింపునకు "అమిక క్యూరీ"
- సుప్రీం కోర్టు ఆసక్తికర నిర్ణయం
- అశ్వారావుపేటలోని ఓ ఫ్యాక్టరీపై ఫిర్యాదుకు సిద్ధం
- పట్టణమంతా బూడిద బూడిద

వివరాలు 16 లో..



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట పట్టణం కాలుష్యంతో అవస్థలు పడుతున్నది. ఓ ఫ్యాక్టరీ అనుక్షణం విడుదల చేస్తున్న డస్ట్ పౌరుల జీవితాలతో ఆటలాడుతున్నది. ఏ ఇంట్లో చూసినా అన్ని వస్తువులూ నాశనమవుతున్నాయి.

16 లో..



# రాష్ట్ర సరిహద్దుదాటి అక్రమ..
# చౌరబాటు

**సత్తుపల్లి-ప్రభాతవార్త**

పూర్వం సత్తుపల్లిని ఏలి డబ్బు సంచులు పట్టుకుపోయిన ఓ తహాశీల్దార్ తలలు తీసి తలలు పెట్టేస్తాడని ప్రతీతి. అతనిపై చాలా ఫిర్యాదులు కుప్పలు తెప్పలుగా పేరుకున్నాయి. ఇదే క్రమంలో ఇప్పుడు మరో దాష్టీకం వెలుగు చూసింది. అది అలాంటిదిలాంటిది కాదు. ఏకంగా అంతర్రాష్ట్ర సరిహద్దుల్నే చెరిపేశాడామహానుభావుడు.

- ఆంధ్రా భూస్వాములకు తెలంగాణా పాస్ పుస్తకాలు
- ఓ తహాశీల్దార్ బరి తెగింపు
- సాగునీటి వనరులను నిలువునా మింగేశారు
- ఇరిగేషన్-రెవెన్యూలు కళ్ళుమూసుకున్నాయి
- ఈ దౌర్జన్యాన్ని అడ్డుకునేవారే లేరా
- నీటిపారుదల డిఈఈ రొటీన్ డైలాగ్
- ఆందోళనకు సిద్ధమౌతున్న స్థానిక రైతులు

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా కామన్ డైట్

(మొదటి పేజీ తరువాయి..)

సిబ్బంది, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మానవ వనరులే రాష్ట్రంలో బలమైన వనరులని, వీరి అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు. రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి విద్యార్థులపై ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులు బలమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యవంతంగా ఎదిగే దిశగా ప్రజా ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకున్నదని అన్నారు. ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు. ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు, తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. పిల్లలు బాగా చదువుకొని విజయం



సాధించాలని, విద్యార్థులు విజయం సాధిస్తే ప్రభుత్వం చాలా సంతోష పడుతుందని అన్నారు. పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని, వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో నివేదిక తెప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీనివల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతుందని, ఖజానాపై భారం పడిన పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు 5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు.



ప్రజా ప్రభుత్వం లో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లి దండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. ప్రతి పేదవాడికి సమీకృత గురుకులాల్లో అడ్మిషన్స్ దొరికే వరకు అవసరమైన పాఠశాలల నిర్మాణం చేస్తామని అన్నారు. బోనకల్ మండలం లక్ష్మీపురం వద్ద యంగ్ ఇండియా సమీకృత విద్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశామని, త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి నెలల తరబడి గురుకులాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని పరిశీలించి పూర్తి స్థాయిలో క్లియర్ చేశామని అన్నారు. గురుకులాలకు వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటా మని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, అధ్యాపకులు అంతే జాగ్రత్తగా చూసు కోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని , ఉపాధ్యాయులు పిల్లలచే పూజింపబడాలని కోరుకుంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు మహిళా సంఘాలచే కల్పించామని, గతంలో నిర్లక్ష్యం వహించిన డీఎస్సీ ని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేపట్టి 11 వేల మంది టీచర్లను భర్తీ చేశామని, త్వరలో మరో 6000 టీచర్ల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 55 వేలకు పైగా నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని, ప్రభుత్వంలో ఉన్న ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించామని, స్వయం ఉపాధి ద్వారా మిగిలిన యువకులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా 40 శాతం డైట్ చార్జీలను పెంచడం ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా నడిచే కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ గురుకులాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు అమలు అవుతాయని అన్నారు. అంతకు ముందు కార్యక్రమంలో గురుకులంలో 10వ తరగతి చదువుతున్న గిరీష్ అనే విద్యార్థి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో పిల్లల ఆరోగ్య చెక్ అప్, పౌష్టికాహారం అందేది కాదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పిల్లలకు మంచి ఆహారం అందుతుందని రెగ్యులర్ గా హెల్త్ చెకప్ జరుగుతున్నాయని అన్నారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం వల్ల విద్యార్థులకు చాలా మేలు జరుగుతుందని, ఇందుకు గాను ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు విద్యార్థి తెలిపారు. గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదివే లోకేష్, జగదీష్ విద్యార్థుల తండ్రి నరేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం పిల్లలు చాలా ఆనందంగా ఉన్నారని, పాఠశాలలో డైట్ చార్జీలతో పాటు సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, తన ఇద్దరు పిల్లలు గతంలో చాలా ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. బోనకల్ మండలం లోని విద్యార్థుల పట్ల ప్రత్యేకంగా డిప్యూటీ ముఖ్యమంత్రి చల్లని చూపు ఉంటుందని అన్నారు. గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదివే గిరిష్ తల్లి మాట్లాడుతూ, గతంలో తన కుమారుడు ఇక్కడ చదివేందుకు నిరాకరించాడని, డార్మెంటరీ, ఫుడ్ బాగా ఉండేవి కాదని, ఇక్కడి ప్రిన్సిపల్ తన పిల్లలుగా భావించి బాగా శ్రద్ధ వహించారని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పిల్లలకు సౌకర్యాలు బాగా ఉన్నాయని తెలిపారు. గురుకులాల్లో పదవ తరగతి తర్వాత ఇంటర్ విద్య మాత్రమే ఉంటుందని, డిప్లొమా వంటి కోర్సులు కూడా ఉండేలా చూడాలని ఆమె ఉప ముఖ్యమంత్రిని కోరారు. అనంతరం విద్యార్థులతో, విద్యార్థుల తల్లిదండ్రులలో కలిసి ఉప ముఖ్యమంత్రి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహా రావు, ఆర్.సి.ఓ., ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో వెలసిన శ్రీరంగనాథుడు

**గజవాహనంపై వచ్చి కొలువుదీరిన స్వామి**

**రంగనాయక గుట్టపై చారిత్రక అనమల్లు**

**16 నుంచి ధనుర్మాసోత్సవాలు**

**ముస్తాబైన వైష్ణవాలయాలు**

ఖమ్మంకల్చరల్, ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలో రంగనాయకుల గుట్ట పై కొలువైన స్వయంభు లక్ష్మీ రంగనాథస్వామి దేవాలయం అత్యంత పురాతన,ప్రాచీన ఆలయం."శయన రూపంలో "ఆదిశేషుడిపై భక్తులకు అనుగ్రహిస్తున్న శ్రీరంగనాథ క్షేత్రమిది. ఇదే శ్రీ మహావిష్ణువు స్వయంభు:గా వెలియడం ఇక్కడి విశేషం. 'విష్ణుమూర్తి నాభిలోంచి పెరిగిన కమలం నుంచి పుట్టిన బ్రహ్మ సృష్టి బాధ్యత స్వీకరించినపుడు తనతో పాటు నిత్యం ఉండమని శ్రీమహావిష్ణుని కోరడం, అప్పుడు విష్ణువు పాలకడలిలో శేషతల్పంపై పడుకున్న తన విగ్రహాన్ని బ్రహ్మకు ఇచ్చాడని ప్రతీతి. ఇదే దేవుని మొదటి విగ్రహం.ఆ విగ్రహం శ్రీరంగనాథునిది కావడం విశేషం.ఆ శ్రీరంగనాథుడి ని ఆరాధిస్తూ సృష్టి పూర్తి చేసిన బ్రహ్మ ఆ విగ్రహాన్ని సూర్యుడికి ఇచ్చాడు. సూర్యుడు తన కొడుకైన మనువుకు ,మనువు తన కొడుకైన ఇక్ష్వాకువు కు ఇచ్చాడు. అలా అదే వంశంలో పుట్టిన శ్రీరాముడు తన ఇలవేల్పు అయిన శ్రీరంగనాథ విగ్రహాన్ని ఆరాధించాడు. ఆ పై విభీషణుడు అడిగితే రాముడు తమ ఇలవేల్పు అయిన శ్రీరంగనాథ విగ్రహాన్ని కానుకగా ఇచ్చాడు.కాగా లంకకు తీసుకెళ్ళే దారిలో విభీషణుడు స్నాన సంధ్యాధులు చేయుటకు కావేరి తీరాన ఇసుక దిబ్బపై విగ్రహాన్ని ఉంచాడు. కావేరి తీర నిర్మల వాతావరణానికి పరవశించిన శ్రీరంగనాథుడు తానిచటనే స్థిరనివాసం ఏర్పార్చుకుంటానని ,రాత్రి సమయన ఇచటికి వచ్చి ఆరాధింపుమని ఆదేశించారు.కావేరి తీరమందు గల శ్రీరంగం నందు శ్రీరంగనాథుడు విభీషణునికి ఇచ్చిన మాట ప్రకారం దక్షిణ దిశ (లంక) వైపు చూస్తు వెలసియున్నడు.అదే విధంగా మన స్తంభాద్రిలో గల రంగనాథుడు (విగ్రహం)

దక్షిణ దిశగా చూస్తు మౌద్గల్య మహాముని కోరిక మేరకు ఇక్కడ సేద తీరినట్లు స్థల పురాణం తెలియజేస్తుంది. 'అలంకారప్రియో విష్ణు' అన్నట్లు గా నిత్యాలంకార శోభితుడై శ్రీరంగమందు వేంచేసిన శ్రీరంగనాథుడు విహార యాత్ర కు బయలుదేరి స్తంభాద్రి పట్టణంలో గల రంగనాయకుల గుట్టపై గజవాహనాధియుక్తుడై కొలువుదీరినట్లు మనకు చెక్కు చెదరని అనమల్లు నేటికి కనిపిస్తాయి.శేషసాయి రూపంలో గోదా,శ్రీలక్ష్మి సమేతుడై ఉభయ దేవేరితో



ఖమ్మంలో కొలువైన రంగనాథున్ని సేవించడమంటే శ్రీరంగంలోని సాక్షాత్తు ఆ శ్రీరంగనాథుడిని సేవించడం లాంటిదని వేదపండితులు తెలుపుతున్నారు. శ్రీరంగనాథున్ని పొందడం కోసం గోదాదేవి ధనుర్మాసవ్రతాన్ని ఆచరించింది.శ్రీరంగనాథున్ని తన సంకీర్తనలతో సేవించిన గేయమాలలే "తిరుప్పావై' .ఈ ధనుర్మాసంలో శ్రీపాంచరాత్ర ఆగమానుసారం పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.స్వామి వారికి దర్శించుకునేందుకు ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అర్చకులు తెలిపారు.జిల్లా లోని వైష్ణవ ఆలయాల్లో ఈ నెల 16 నుంచి జనవరి 14 వరకు ధనుర్మాసోత్సవాలను భక్తి ప్రపత్తులతో నిర్వహించనున్నారు.3న శ్రీలక్ష్మి సహస్రనామార్చన (కుంకుమ పూజలు),10న ఏకాదశి(ముక్కోటి),తెల్లవారు జామున స్వామి వారి అభిషేకాలు,ఉత్తరద్వార దర్శనం ,11న కూడారోత్సవం,108 మంగళ హారతులు,మహా అన్నదానం,13న గోదా శ్రీరంగనాధుల కళ్యాణోత్సవం ,14న మకర సంక్రాంతి మకర దీపోత్సవం జరుగుతుందని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారి కృపాకు పాత్రులు కావాలని కోరారు.ఖమ్మం శ్రీలక్ష్మి రంగనాథస్వామి ఆలయంలో వంశపారంపర్యఅర్చకులు బూరుగడ్డ

శ్రీధరాచార్యులు(ప్రధాన అర్చకులు),బూరుగడ్డ చక్రధరాచార్యులు(అర్చకులు).వెంకటకృష్ణమాచార్యులు, ఉత్సవ నిర్వహకులు బూరుగడ్డ ఆచార్య సాందీప్ ప్రత్యేక పూజలు జరుపనున్నారు.భద్రాచలం రామాలయం,అన్నపురెడ్డిపల్లి వెంకటేశ్వరదేవాలయం ఖమ్మం లక్ష్మీనర్సింహస్వామిదేవాలయం, కమాన్‌బజార్ వెంకటేశ్వరస్వామి దేవాలయం ,కాల్వొడ్డు సత్యనారాయణ స్వామి ,మధిర,కొత్తగూడెం, పాల్వంచ,సత్తుపల్లి ,వైరా తదితర ప్రాంతాల దేవాలయాల్లో ధనుర్మాసోత్సవాలు భక్తిశ్రద్దలతో జరుపనున్నారు.

## యాచకులకు దివ్యాంగులకు రగ్గులు పంపిణీ..



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*
చలి తీవ్రత పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో దివంగత కోనేరు నాగేశ్వర్ రావు ఇంటి వద్ద , బస్టాండ్ లో, పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో రోడ్ల పక్కన ఉండే ఎంతోమంది అనాధలు చలి తీవ్రతను తట్టుకోలేక ఇబ్బంది పడుతుంటే వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 50 రగ్గులు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ లయన్ మన్నెం జవహర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని




మాట్లాడుతూ ... ఇలానే ప్రతి ఒక్కరు సమాజంలో ఎంతో మంది పేదలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోనేరు ట్రస్ట్ చైర్మన్ లయన్ కోనేరు పూర్ణ చందర్ రావు, సీనియర్ లయన్ లీడర్ లయన్ మోరిసెట్టి మోహన్ రావు , లయన్స్ క్లబ్ కొత్తగూడెం అధ్యక్షుడు షేక్ దస్తగిరి , కోశాధికారి లయన్ చెరుకు శ్రీనివాస్ , లయన్ శ్రీశైలం జయ కుమార్ , ఉపాధ్యాయుడు చందర్ రావు , లు పాల్గొన్నారు

## 'గూడెం' సత్తా చాటాలి...
### - క్రీడాకారులకు ఆల్‌దిబెస్టు చెప్పిన ప్రముఖులు



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*
హైదరాబాద్‌లో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి జరిగే మ్యాచ్‌కు కొత్తగూడెంకు చెందిన ముగ్గురు క్రీడాకారులు ఎంపికయ్యారు. గూడెంకు చెందిని సాయి సాకేత్, తనిష్క్, జైగణేష్‌లో జిల్లా నుంచి తలపడనున్నారు. అండర్ 14 జిల్లా క్రికెట్ జట్టు ఎంపికలు ఇటీవల ఖమ్మం జిల్లా సర్దార్ పటేల్ స్టేడియంలో ఘనంగా జరిగింది. క్రికెట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి చేకూరి వెంకట్, కో ఆర్డినేటర్ ఎండీ మసూద్ ల ఆధ్వర్యంలో ఈ ఎంపికలను నిర్వహించారు. ఎంపికలకు హాజరైన క్రీడాకారుల్లో అత్యంత ప్రతిభ కనపర్చిన సాయిసాకేత్, తనిష్క్, జైగణేష్‌లను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే నాకౌట్ టోర్నీలో తలపడనున్నాయి. వీరితో పాటు కోచ్‌లు నిరంజన్, ప్రసాద్‌లను పలువురు క్రీడాకారులు, ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించి ఆల్‌దిబెస్టు చెప్పారు.

## రసవత్తరంగా సాగుతున్న టెన్నీస్ టోర్నమెంట్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*
భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల క్రీడామైదానంలో స్టేట్ లెవెల్ లైట్ వెయిట్‌టెన్నిస్ బాల్ టోర్నమెంట్ రసవత్తంగా సాగుతుంది. శనివారం పోటీల్లో స్కూల్ సేన, భిక్షు లెవెన్ తలపడగా స్కూల్ సేనా జట్టు విజయం సాధించింది. ఈ జట్టులో ప్రతిభ కనపరిచిన చంద్రకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును కైవసం చేసుకున్నాడు. ఈ అవార్డును బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ అకోజు సునీల్‌కుమార్ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణ, లంకపల్లి విశ్వనాథ్, బద్ధి బాబి, చిట్టిమల్లు అనిల్‌కుమార్, గఫూర్ ఉన్నారు.

## గురుకులంలో కొత్త మెనూను ప్రారంభించిన జిల్లా మార్కెటింగ్ అధికారి



*ఎర్రుపాలెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త:*
రాష్ట్రంలోని దళిత, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించటమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జిల్లా మార్కెటింగ్ అధికారి అబ్దుల్ అలీమ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎర్రుపాలెం గురుకుల పాఠశాలలో రోజువారి డైట్ మెనూను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారాన్ని అందించేందుకు డైట్ ఛార్జీలను పెంచటం జరిగిందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం సివిల్ ఇంజనీర్ వంశీకృష్ణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చావా జ్యోతి, వైస్‌ప్రిన్సిపల్ ఇనోక్, జూనియర్ వైస్‌ప్రిన్సిపల్ డి.మధు, పేరెంట్ కమిటీ సభ్యులు చిట్టిబాబు, బాబూరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మీనవోలు ఎస్సీ హాస్టల్‌లో కూడా కొత్త మెనూ కార్యక్రమాన్ని ఎంపీడీవో సురేందర్, మండల ప్రత్యేక అధికారి కేవీ.నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులతో మాటామంతీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కామన్ డైట్ ప్లాన్‌లో భాగంగా ఈ హాస్టల్‌లో కూడా ఈ దాన్ని పాటించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి



*తల్లాడ, డిసెంబర్ 14, ప్రభాతవార్త*
మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద చెక్కులు మంజూరు కాగా ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు పంపిణీ చేశారు. అంజనాపురం గ్రామానికి చెందిన శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతినేని చలపతిరావు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ఆటో మోటార్ ప్రధమ మహాసభలు జయప్రదం చేయండి

*తల్లాడ, డిసెంబర్ 14, ప్రభాతవార్త*



నేడు ఖమ్మంలో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఖమ్మం జిల్లా ఆటో మోటార్ ప్రధమ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రమైన తల్లాడలో తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ లాల్‌మియా ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో నాయకులు తాళ్ళూరి నరసింహారావు, కాంపాటి పుల్లారావు, బడే నాగ మురళీ, సైదా తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పోలీసులకు పట్టుబడ్డ గంజాయి ముఠా!
### వారి నుండి రెండు మోటార్ సైకిల్ రెండు సెల్ ఫోన్లు స్వాధీనం



*సత్తుపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త*
యువకులు జలసాలకు అలవాటు పడి గంజాయి చిన్న చిన్న పొట్లాలు కట్టుకొని అమ్ముకునే ముఠా పోలీసుల చేతికిసిక్కింది. సత్తుపల్లి మండలానికి చెందిన ఐదుగురు ఎంసురు మండలానికి చెందిన ఒకరు వీరంతా గంజాయి తాగే అలవాటు పడి చిన్న చిన్న పొట్లాలు కట్టి పొట్లం రూ500 రూపాయలకే రహస్యంగా అమ్ముకుంటున్నారు. కల్లూరు ఏసిపి ఏ రఘు ఆదేశాల మేరకు సిఐటి కిరణ్ ఎస్ ఐ పి రఘు తన సిబ్బందితో సత్తుపల్లి పట్టణంలోని మెట్ట ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో ఓ రైతు తోటలో ఈ గంజాయి ముఠా యువకులు విక్రయాలు కొనసాగిస్తున్నారని సమాచారం రావడంతో ఆరుగురు వ్యక్తులలో ఇద్దరు పరారు గాక నలుగురు యువకులు పోలీసులకు పట్టుబడ్డారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన ఆరుమళ్ళ తరుణ్ కుమార్ సిద్ధారం గ్రామానికి చెందిన జగన్ అఖిల్ రేజర్ల గ్రామానికి చెందిన కలపాల రాంబాబు పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన షేక్ ఇబ్రహీం పోలీసులకు పట్టుబడగా వీరు నుండి 111.29 గ్రాముల గంజాయి దీని విలువ రూ 2,782 లు కాగా వీరు నుండి రెండు మోటార్ సైకిల్ లో రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐటీ కిరణ్ తెలిపారు. రేజర్ల గ్రామానికి చెందిన జుంజునూరు సింహాద్రి లింగ పాలానికి చెందిన త్రినాథ్ లో ఇద్దరు పరార్ లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## గిరిజన ఆవాసాల్లో 256 త్రీఫేస్ విద్యుత్ కనెక్షన్లు అందించాం
### - కొత్తగూడెం ఎస్ఈ మహేందర్ వెల్లడి

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*
నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో ఎస్టీఎస్డీఎఫ్ నిధుల క్రింద ఇప్పటి వరకు 256 ఎస్టీ ఆవాసాలకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందించామని సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి. మహేందర్ తెలిపారు. ఇందులో ప్రతిపాదించిన 267ఎస్టీ ఆవాసాలకు 256 పూర్తి చేశామని మిగతావాటికి అటవి శాఖ నుండి ఆమోదం పొందాల్సి ఉందని అన్నారు. ఎన్పీడీసీఎల్ గిరిజన పల్లెల్లో 100 శాతం విద్యుదీకరణ పూర్తి చేయడానికి అనేక చర్యలు తీసుకుందని, మిగిలినవాటికి అటవి శాఖ నుండి అనుమతులు రాగానే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని అన్నారు. అన్ని మారు మూల గిరిజన పల్లెలకు విద్యుత్ అందించడం ప్రథమ లక్షంగా పెట్టుకున్నామని అందుకు కావలసిన చర్యలు అన్ని తీసుకుంటున్నామని వివరించారు. విద్యుత్ అందించడం వలన అన్ని రంగాలు అభివృద్ధిలో ముందుకు వెళ్తాయని అన్నారు. ఎస్టీ ఆవాసాలకు విద్యుత్ శాఖ పెద్దపీట వేసిందని, వారు ఆర్థికంగా, సామాజికంగా ఎదగటానికి ఎంతగానో దోహదపడుతుందని వ్యక్తం చేసారు. లైన్ లు వేయలేని చోట సోలార్ విద్యుత్ అందుబాటులో ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పల్లె విద్యుత్ వెలుగులతో విరాజిల్లాలని లక్షంగా పెట్టుకొని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై పనిచేస్తున్నామని ఈ సందర్భంగా చెప్పారు .

## కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడండి

*తల్లాడ, డిసెంబర్ 14, ప్రభాతవార్త*



తల్లాడ పట్టణంలోని వీధులలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని శనివారం గ్రామ సభలో బిజేపి నాయకులు వాడవల్లి నాగేశ్వర ఒరావు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే గ్రామంలో అనేక చిన్నారులను, వృద్దు లను కోతులు గాయపరిచాయని, ఇళ్ళలోకి చొరబడి ఆహార పదార్ధాలను, పప్పు దినుసులను, విలువైన వస్తువులను కోతులు నష్టపరుస్తున్నాయని, తక్షణం అధికారులు స్పందించి కోతులను పట్టుకుని అడవుల్లోకి పంపించాలని ఆయన కోరారు.




## భద్రాద్రి దేవస్థానంలో వైభవంగా కృతిక దీపోత్సవం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

దక్షిణ అయోధ్య గా పేరొందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో కృతిక దీపోత్సవం కార్యక్రమం శనివారం సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పవిత్ర గోదావరి నుంచి తీర్థ జలాలు తీసుకు వచ్చి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. దీపోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమయంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆదివారం అగ్ని ప్రతిష్ఠ హోమం నిర్వహించనున్నారు. నిత్య కళ్యాణ మండప వేదిక వద్ద ఉత్సవమూర్తులకు పంచామృతం అభిషేకం నిర్వహించి సాయంత్రం హోమం నుంచి తీసుకొచ్చిన జ్వాలతో దీపాలను వెలిగించనున్నారు. పౌర్ణమి సందర్భంగా కృతిక నక్షత్రాన్ని పురస్కరించుకొని ఏటా భద్రాద్రి రామాలయంలో కృతిక దీపోత్సవం నిర్వహించడం అనాదిగా వస్తున్న సంప్రదాయమని వేదపండితులు వెల్లడించారు.



## బీసీఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

-డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రమేష్ చంద్ర

భద్రాచలంటౌన్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :

అమర జీవి బండారు చంద్రరావు 39 వ వర్ధంతి సందర్భంగా బండారుచంద్రరావు(బి.సీ.ఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడుతూ .. కరోనా సమయంలో బిసిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో కరోనా ఐసోలేషన్ కేంద్రం నిర్వహించటం, కరోనాతో చనిపోయిన వారికి అంత్యక్రియలు నిర్వహించటం, గోదావరి వరద బాధితులకు సహాయ కార్యక్రమాలు చేపట్టటం అభినందనీయమని పేర్కొన్నారు.ట్రస్ట్ ద్వారా సేవలు మరింత కొనసాగించాలని కోరారు. భద్రాచలం ప్రభుత్వ వైద్యశాల ఆర్. ఎం. ఓ డాక్టర్ సంతోష్ తన సిబ్బంది టెక్నీషియన్ శ్రీనివాసరావు, సిబ్బంది సహకారంతో దాతల నుండి రక్తం తీశారు. ఈ కార్యక్రమానికి ట్రస్టు కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షత వహించారు. జిందాఫౌండేషన్ జిందా, అన్నవరపు కనకయ్య,మచ్చ వెంకటేశ్వర్లు, యలమంచిలి రవికుమార్, కారంపుల్లయ్య, ఎంబీ నర్సారెడ్డి, గడ్డం స్వామి, సున్నం గంగా, వై వి రామారావు, పి సంతోష్‌కుమార్, డి.సీతాలక్ష్మి,బి.బి.జి.తిలక్, ఎన్ .లీలావతి, ఎం నాగరాజు, రాఘవయ్య, అజయ్ కుమార్,మచ్చ రమాదేవి, ఏజే గౌతమి, తదితరులు పాల్గొన్నారు. రక్తం ఇచ్చిన వారిలో భద్రాద్రి వాటర్ ప్లాంట్ అధినేత జె.రామాచారి, పృధ్వి ఫౌండేషన్ అధినేత పృథ్వి, జింద ఫౌండేషన్ సభ్యులు, ఉన్నారు. శిబిరం నిర్వహించడం ద్వారా వచ్చిన రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి అందజేశారు.



## టిజిఆర్ఎస్ఏ జిల్లా ఉపాధ్యక్షుడిగా కల్లూరి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా దుమ్ముగూడెం మండలంలో గిరిధావర్ గా పనిచేస్తున్న కల్లూరి వెంకటేశ్వరరావును ఎన్నుకున్నారు. అసోసియేషన్ జిల్లా సమావేశంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కల్లూరి వెంకటేశ్వరరావును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు తనకు ఈ పదవి అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పోరాట ఓనమాలను నేర్పిన మన్యం ముద్దుబిడ్డ బండారు చంద్రరావు

-అమరవీరుల త్యాగఫలమే భద్రాచల నియోజవర్గ అభివృద్ధి.....!

-బండారు చంద్రరావు 39 వ వర్ధంతి సందర్భంగా ఘననివాళి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలందోపిడీకి గురవుతున్న ఆదివాసి బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉద్యమాల ఓనమాలను దిద్దిన మన్యం ముద్దుబిడ్డ బండారు చంద్రరావు అని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు.శనివారం సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరజీవి బండారు చంద్రరావు 39వ వర్ధంతి సభలో కనకయ్య మాట్లాడుతూ 1978 ఎమర్జెన్సీ నిర్బంధాన్ని సైతం ఎదుర్కొని ఈ ప్రాంత ప్రజల కోసం ఉద్యమాలను నిర్వహించిన చంద్రరావు, భీష్మారావు లపై అక్కస్సుతో నక్సలైట్లు కాపు కాసి 1985 సంవత్సరం నవంబర్ 5వ తారీఖున పూర్వపు భద్రాచలం డివిజన్ లోని విఆర్ పురం మండలం జీడిగుప్ప వద్ద కాపు కాసి అత్యంత కిరాతకంగా నరికారని ఆ దాడిలో భీష్మ రావు అక్కడికక్కడే మృతిచెందగా 38 రోజులపాటు మృత్యువుతో పోరాడి బండారు చంద్రరావు డిసెంబర్ 13న అమరుడయ్యారని గుర్తు చేశారు.

భౌతికంగా చంద్రరావు మన మధ్య లేకపోయినా ఆయన నేర్పిన ఉద్యమ పాఠాలు ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయని స్పష్టం చేశారు.రానున్న రోజుల్లో బండారు చంద్రరావు పేరుమీద మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు పార్టీ సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.



-అమరవీరులత్యాగఫలమేభద్రాచల నియోజవర్గ అభివృద్ధి-యలమంచి రవికుమార్

ఈ ప్రాంత ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగావిడిచిన అమరవీరుల త్యాగ ఫలితంగానే ప్రస్తుతం భద్రాచలం నియోజవర్గం అభివృద్ధి చెందిందని సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్ పేర్కొన్నారు. బండారు చంద్రరావు 39 వ వర్ధంతి సభకు రవికుమార్ హాజరై మాట్లాడారు. కుటుంబాల కంటే ప్రజలే ముఖ్యమని నమ్మి ఈ ప్రాంత ప్రజల కోసం తుది శ్వాస విడిచే అంతవరకు బండారు చంద్రరావు యలమంచి సీతారామయ్య టీవీఆర్ చంద్రం బిఎస్ రామయ్య శ్యామల వెంకటరెడ్డి బత్తుల భీష్మారావు వంటి నాయకులు ఉద్యమాలు నిర్మించారని గుర్తు చేశారు. కనీస మౌలిక వసతులు కూడా లేని రోజులలో ప్రజలను చైతన్య పరుస్తూ జమీందార్ గిరి, పెత్తందారులకు వ్యతిరేకంగా కూలిపోరాటాలు, ఆదివాసీల పోరాటాలు నిర్వహించి మన్యం అభివృద్ధికి బాటలు వేశారని అటువంటి అమరుల త్యాగాలతో నిర్మితమైన సిపిఎం పార్టీ ప్రస్తుతం కష్ట కాలంలో ఉన్నప్పటికీ తిరిగి పుంజుకొని భద్రాచలం గడ్డపై ఎర్రజెండాను ఎగిరేయటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ నియోజక వర్గం కోసం త్యాగాలు చేసిన అమరవీరుల చరిత్రలను నేటితరం యువతకు తెలియజేస్తూ పార్టీని పునర్నిర్మించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఈ సందర్భంగా రవికుమార్ పిలుపునిచ్చారు. చంద్రరావు 39వ వర్ధంతి సభకు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా పార్టీ జెండాను ఎలమంచి రవికుమార్ ఆవిష్కరించగా రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు, చంద్రరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులుబండారు శరత్ బాబు, ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారిల్లి సంతోష్ కుమార్, డి సీత లక్ష్మీ,సీనియర్ నాయకులు బిబిజి తిలక్, పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, చుక్క మాధవరావు,ఏ.రత్నం,ధనకొండ రాఘవయ్య, అజయ్ కుమార్, సంద్ర భూపేంద్ర ,నకరికంటి నాగరాజు,శ్రీనివాస్,శ్రీనివాస్, పాల్గొన్నారు.

## కొత్త మెనూ విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో మేలు

-భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

-దుమ్ముగూడెం ఆశ్రమ వసతి గృహాల్లో ప్రారంభమైన కొత్త మెనూ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




హాస్టల్ విద్యార్థుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త మెనూ విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీ నగరం గ్రామంలో ఉన్న కే.రేగుపల్లి వన్ గిరిజన బాలికల వసతి గృహంలో నూతన మెనూను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం మెనూ చార్జీలు పెంచి నాణ్యమైన భోజన వసతి సౌకర్యాన్ని కల్పించాలనే ఉద్దేశంతో కొత్త మెనూను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు విద్యార్థులకు



పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన తెలిపారు విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యమైన భోజనంతో పాటు విద్యను అందించాలని ఈ సందర్భంగా సిబ్బందిని కోరారు. అలాగే మండలంలోని దుమ్ముగూడెం లో ఉన్న ఎస్టీ బాలుర ఎస్ సి బాలుర బిసి మహిళల వసతి గృహాల్లో కొత్త మెనూను దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ దుమ్ముగూడెం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ పుల్లారెడ్డి లు ప్రారంభించారు మంగువాయి బాడువ గౌరవరం ఆశ్రమ పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ ట్రైకార్ జిఎం కుంజా శంకర్ కొత్త మెనూప్రారంభించారు మండలంలోని ఆర్లగూడెం కొత్తపల్లి రామచంద్రుని పేట నారాయణరావుపేట తదితర ఆశ్రమ పాఠశాలలో కూడా విద్యార్థుల కోసం కొత్త మెనూ ను శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు సిబ్బంది సహపంక్తి భోజనాన్ని చేశారు.

## ఎస్‌టిఎఫ్‌టిజి మండల అధ్యక్షుడిగా బొడ్డు నాగేశ్వరరావు ఎంపిక

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :



స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర దుమ్ముగూడెం మండల అధ్యక్షుడుగా బొడ్డు నాగేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం సమావేశం లక్ష్మీనగరం గ్రామంలో శనివారం జరిగింది. ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయినంపూడి జపాన్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి కోండ్రు పాపారావులు ఆధ్వర్యంలో బొడ్డు నాగేశ్వరరావును మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ డిఏలు విడుదల చేయాలని పిఆర్సి వెంటనే ప్రకటించాలని ఖాళీగా ఉన్న అన్ని క్యాడర్లోని పదోన్నతులు వెంటనే భర్తీ చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకత్వానికి నూతనంగా ఎంపికైన కొట్టు నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బి సైదులు పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న టేకు కలప పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

చత్తీష్ గడ్ రాష్ట్రం నుండి దుమ్ముగూడెం మండలం మీదుగా అక్రమంగా టేకు కలపను తరలిస్తుండగా శనివారం తెల్లవారుజామున దుమ్ముగూడెం అటవీ రేంజ్ అధికారులు దాడి చేసి స్వాధీనపరుచుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి చత్తీస్గడ్ నుండి టేకు దిమ్మలను దుమ్ముగూడెం మండలం మీదుగా అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు దుమ్ముగూడెం అటవీ రేంజ్ అధికారి కమల ఆధ్వర్యంలో సిబ్బంది అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశారు మండల



పరిధిలోని చింతగుప్ప గ్రామం వద్ద బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 11 టేకు దిమ్మలను స్వాధీనపరచుకొని భద్రాచలం డివిజన్ కేంద్రానికి తరలించారు ఈ దాడుల్లో డిఆర్ఓ శోభన్ దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశాలు



*రుద్రంపూర్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియాలోని ఉదయం జే.వి.ఆర్ సి.హెచ్.పి లోని ఉద్యోగులకు, సాయంత్రం ఏరియా వర్క్ షాప్ నందు జిఎం ఆఫీస్ ఉద్యోగులకు, ఆర్.సి.హెచ్.పి ఉద్యోగులకు అలాగే ఏరియా వర్క్ షాప్ లోని ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ... ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం మన కొత్తగూడెం ఏరియా నందు జరుపుకుంటున్నట్లుగా అందులో భాగంగా ఈరోజు ఉదయం జే.వి.ఆర్.సి.హెచ్.పి ఉద్యోగులకు సాయంత్రం ఏరియా వర్క్ షాప్ నందు జిఎం ఆఫీస్ ఉద్యోగులకు, ఆర్.సి.హెచ్.పి ఉద్యోగులకు అలాగే ఏరియా వర్క్ షాప్ లోని ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, బొగ్గు వినియోగత పెరిగినందువలన నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును రవాణా చేసి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో అధిగమించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితోనే ఇది సాధ్యమని, నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం మరియు సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, డిజిఎం (ఈ ఎం) కే సోమశేఖర్ రావు, సీనియర్ పిఓ ఎం.మురళి, ఎస్ఈ (ఈ ఎం) కరిముల్లా, ఎస్ఈ (ఐఈడి) కే.ఆర్ నాగభూషణం, ఏరియా వర్క్ షాప్ ఇంజనీర్ లు బి.శంకర్, అనిల్ ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు మరియు అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## 17 న జిల్లా క్రాస్ కంట్రీ చంపియన్షిప్ పోటిలు

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*

బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అద్వర్యంలో ఈ నెల 17 వ తేది మంగళవారం సాయంత్రం 3 గంటల నుండి పాల్వంచ ,చింతల చెరువు లేక్ పై జిల్లా క్రాస్ కంట్రీ (పరుగుపందెం ) చంపియన్షిప్ పోటిలు నిర్వహిస్తామని బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు .ఈ పోటిలు 16 సంవస్త్రలా లోపు బాలబాలికలకు 2 కిలోమీటర్లు పరుగుపందెం ,18 సంవస్త్రలా లోపు బాలురకు 6 కిలోమీటర్లు ,బాలికలకు 4 కిలోమీటర్లు ,20 సంవస్త్రలా లోపు బాలురకు 8 కిలోమీటర్లు ,బాలికలకు 6 కిలోమీటర్లు ,పురుషులకు మరియు స్త్రీలకు 10 కిలోమీటర్లు పరుగు పందెం నిర్వహించి పోటిలలో గెలుపొందినవారికి మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు ప్రదానం చేస్తమని .ఈ పోటీలలో ప్రతిభ చూపినవారిని ఈ నెల 22 న నాగారకర్నూల్ లో జరగబోవు తెలంగాణ రాష్ట్ర క్రాస్ కంట్రీ చంపియన్షిప్ కు పంపుతామని తెలిపారు .కావున జిల్లా లోని ఆథ్లెట్లు ఈ నెల 17 న 3 గంటలకు ,పాల్వంచ, చింతల్ చెరువు లేక్ వద్ద ఆథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ ను రిపోర్టు చేయలని వివరాలకు 8328616737 సంప్రదించాలని కోరారు.

## గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

### - హాజరుకానున్న 13,465 మంది అభ్యర్థులు

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*



టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. టిజీపీఎస్సీ నిబంధనల మేరకు ఆదివారం 15 మరియు సోమవారం 16 తేదీలలో జిల్లాలో టిజిపిఎస్సి గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేసినట్టు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 13465 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షకు హాజరుకానున్నారని ఇందుకు కొత్తగూడెం పట్టణంలో మొత్తం 38 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అభ్యర్థులందరూ పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ ఎటువంటి పొరపాట్లకు తాగు లేకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## 16వ తేదీన సీఎం కప్ స్విమ్మింగ్ పోటీలు

### - జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ హనుమంత రాజు

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*

ఈనెల 16వ తేదీన సీఎం కప్ జిల్లా స్థాయి స్విమ్మింగ్ పోటీలను నిర్వహించనున్నట్లు స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ హనుమంత రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా స్విమ్మింగ్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు సోమవారం ఉదయం 9 గంటలకల్లా కొత్తగూడెంలోని ప్రగతి మైదాన్ లో హాజరు కావాలన్నారు. అనంతరం సి ఈ ఆర్ క్లబ్ స్విమ్మింగ్ పూల్ వద్ద స్విమ్మింగ్ పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి సీఎం కప్ స్విమ్మింగ్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. 10 నుంచి 17 ఏళ్ల వయసు గల క్రీడాకారులు మాత్రామే ఈ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొనవచ్చు అని తెలిపారు, పోటీలకు హాజరయ్యే సమయంలో ప్రభుత్వం ధృవీకరించిన డేట్ అఫ్ బర్త్, ఆధార్, స్టడీ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన మోరే భాస్కర్: వద్దిరాజు



*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*

తెలంగాణ ఉద్యమకారుడు మోరే భాస్కర్ దశదిన కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావులు పాల్గొని నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారుడు మోరే భాస్కర్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం రూ.5 లక్షల రూపాయలు చెక్కును ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఉప్పలపాటి వెంకటరమణ, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## లోక్ అదాలత్‌లో బీఎస్ఎన్ఎల్ అధికారులు



*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆవరణలో బిఎస్ఎన్ఎల్ డిపార్ట్మెంట్ వారు లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది. టెలిఫోన్ బిల్స్ బకాయిల పరిష్కారం కొరకు బిఎస్ఎన్ఎల్ జిల్లా అధికారి ఆదేశానుసారం గి.ప్రేమలత (ఏవో) ఖమ్మం మరియు బిఎస్ఎన్ఎల్ తిబిలీ సుభాష్ గారు ,ఎస్ డి ఈ సక్రు గారు, జే టి ఓ సందీప్ గారు, ఓఎస్ శివరాంజి గారు, జేఈ జైపాల్ రెడ్డి, టీటీ నిరంజన్, రామ్ కుమార్ గారు పాల్గొనడం జరిగింది ఈ లోక్ అదాలత్ ద్వారా సుమారు 50 మంది కస్టమర్స్ తమ బకాయిలు కట్టడం జరిగింది. దీని ద్వారా సుమారు లక్ష రూపాయల వరకు పరిష్కరింపబడినది అని బీఎస్ఎన్ఎల్ అధికారులు తెలియచేసినారు..

## జిల్లా కోర్టులో వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆనంది మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో శనివారం నిర్వహించిన వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, న్యాయమూర్తులు బత్తుల రామారావు, ఎ. సుచరిత, కె.సాయిశ్రీ హాజరయ్యారు. న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, న్యాయార్థులు సహా 500 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించబడినట్లు వెల్లడించారు. బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, కార్యదర్శి ఎమ్మెస్సార్ రవిచంద్ర, దూదిపాల రవికుమార్, సాదిక్ పాషా, ఎస్. ప్రవీణ్ కుమార్, నల్లమల ప్రతిభ కీలక పాత్ర పోషించారు.ఆనంది మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్: ఛైర్మన్ మరియు వైద్యులు దుర్గా ప్రసాద్ తమ సిబ్బందితో కలిసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. న్యాయవాదులు, న్యాయార్థుల ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నాయని అధ్యక్షుడు లక్కినేని తెలిపారు. న్యాయశాఖ సిబ్బంది నాయకులు రామిశెట్టి రమేష్ లగడపాటి సురేష్, దీకొండ రవికుమార్, రామకృష్ణ, ప్రమీల, మీనా కుమారి, యాద రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు క్రీడా సామాగ్రి అందజేత

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఆనంద ఖని పాఠశాల ఆవరణలో నిర్వహించబడుతున్న అర్బన్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలకు శనివారం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ క్రీడా సామాగ్రిని వితరణగా ఇచ్చారు. ఈ పాఠశాల ప్రత్యేకంగా ప్రభుత్వం చే పాక్షిక అనాథ బాలురకు నిర్వహించబడుతోంది. జిల్లా కలెక్టర్ ఈ పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, యూఆర్ఎస్‌ను తరచూ పరిశీలించాల్సిందిగా ఆదేశించిన మేర, ఆయా అవసరతలున్న విద్యార్థులను గుర్తించి క్రీడా సామాగ్రి తో పాటు పేస్టులు, సబ్బులు, దుస్తులు అందించి చక్కగా చదువుకోవాలని దయాల్ విద్యార్థులను కోరారు

# సత్వర న్యాయానికై లోక్ అదాలత్

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి

*కొత్తగూడెం, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*

ప్రస్తుత సమాజంలో రాజీ మార్గమే మార్గదర్శకమని సత్వర న్యాయం కొరకై లోక్ అదాలత్ ను ఏర్పాటు చేయడం జరిగినది తెలిపారు. ఇటువంటి రాజీమార్గంలో నడిచినవారే సమాజానికి మార్గదర్శకులని వారు అభినందనీయులు అని అన్నారు. శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉమ్మడి కుటుంబం విచ్ఛిన్నం కావడంతో కుటుంబంలో కలతలు పెరిగాయని అన్నారు. చిన్న చిన్న గొడవలు మరియు క్షణికావేశంలో చేసిన నేరాలతో కోర్టు చుట్టు తిరుగుతూ విలువైన కాలం, డబ్బు వృధా అవుతుందని, కక్షిదారులు ఒక్క అడుగు రాజీ



మార్గం దిశగా ప్రయత్నం చేస్తే ప్రతివాదులు రెండు అడుగులు తగ్గే అవకాశం ఉందని



తెలిపారు. కార్యక్రమం అనంతరం యూనియన్ బ్యాంకు, ఎస్బిఐ బ్యాంక్ వారి సహకారంతో కక్షిదారులకు పులిహోర, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రామారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ. సుచరిత, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ , న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోరె భాస్కర్‌కు ఐఎన్టీయూసీ



## నాయకుల నివాళి

*రుద్రంపూర్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*

తెలంగాణ మలిదశ ఉద్యమంలో కొత్తగూడెం పట్టణంలోని రామవరం ప్రాంతం నుంచి కీలకంగా పనిచేసిన మోరే భాస్కర్ రావు ఈనెల 4న అనారోగ్యంతో మరణించాడు. శనివారం జరిగిన దశదిన కార్యక్రమం రామవరం ప్రాంతంలోని సాధన గ్రౌండ్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు రజాక్ పాల్గొని మోరే భాస్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎనలేని పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. కొత్తగూడెం ప్రాంత ప్రజలు గర్వించేలా మోరే భాస్కర్ ఉద్యమ కెరటంలా ముందుకు సాగారని కొనియాడారు. వారి మరణం తెలంగాణకి తీరని లోటు అని చెప్పారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో మల్లారపు మల్లారపు కొమరయ్య, సుద్దాల శంకర్, రెడ్డి ,బత్తిని రాజశేఖర్, సీతారాం రఫీ ,రహిమాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత పాటిస్తూ లక్ష్యాలు సాధించాలి

**- రోజుకు కనీసం 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా సాధించాలి**

**- అన్ని ఏరియాల జీఎం.లకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం**



*కొత్తగూడెం, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*

ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మార్చి 31 వరకు ఇకపై రోజుకు 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలని సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉత్పత్తి, నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. లక్షయాల మేరకు ఉత్పత్తి సాధిస్తున్న గనులను, ఏరియాలను ఆయన అభినందిస్తూ, వెనుకబడి ఉన్న ఏరియాలు ఇప్పుడు పుంజుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యత తగ్గినట్ల యితే వినియోగదారుల విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఏరియాలో పై అధికారుల నుంచి కిందిస్థాయి వరకు అందరూ దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియటానికి ఇంకా 108 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, ఈ సమయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తూ రోజుకు కనీసం 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని అదే మోతాదులో బొగ్గు రవాణా నిర్వహించాలన్నారు. బొగ్గు రవాణాకు ఎటువంటి ఆటంకం లేకుండా, ఎప్పటికప్పుడు రైల్వే అధికారులతో సంప్రదిస్తూ వినియోగదారులకు సకాలంలో బొగ్గు అందచేయాలని సూచించారు. విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత రాకుండా తగినంత బొగ్గును అందజేసే బాధ్యత మనపై ఉందని ఆయన తెలియజేశారు. ఆయనతో పాటు సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వర్ రెడ్డి, హైదరాబాద్ జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవిప్రసాద్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

## కొత్త డైట్‌మోనూను ప్రారంభించిన అధికారులు

***మణుగూరు, ప్రభాతవార్త,*** : రాష్ట్రప్రభుత్వం అన్ని హాస్టల్స్‌లో ప్రతిష్టాత్మకంగా అందించే డైట్‌మెనూను శనివారం మండలంలోని ఎస్సీ బాలికల వసతిగృహంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతిలు ప్రారంభించారు. రాష్ట్రప్రభుత్వం కల్పించిన కొత్తడైట్‌మెనూను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్లు,వార్డెన్ కౌసల్య,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గురుకులాలు, మైనారిటీ హాస్టళ్లల్లో మౌలిక వసతుల పెంపునకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*

గురుకులాలు, మైనారిటీ హాస్టళ్లలోని విద్యార్థులకు మౌలిక వసతులు పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి సోనియానగర్ లోని టీఎంఆర్ఎస్ అండ్ జేసీ కళాశాలలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కామన్ డైట్ మెనూ ను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల ఆహార సదుపాయాలను దృష్టిలో పెట్టుకొని హాస్టళ్లలో మౌలిక వసతుల కోసం 668 కోట్లు కేటాయించిందని అన్నారు. దీనివలన రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 8 లక్షల మంది విద్యార్థులకు 40 శాతం కామన్ డైట్ మెనూ చార్జీలు పెంచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ వర్గాల సంక్షేమం కోసం కట్టిబడిందన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలను చదివించి, ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తీ రాంబాబు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, నాయకులు తాటి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, మాలోత్ కోటి, జమాత్ ఇస్లాం హింద్ సెక్రటరీ జమీర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ దయ వుంటే అంతా మంచే జరుగుతుంది



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*

అమ్మలుకన్న అమ్మ దయ వుంటే అంతా మంచే జరుగుతుందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలో భవాని దీక్షాపరులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక బాపూజీనగర్ లోని ఆంజనేయస్వామి దేవాలయంలో అమ్మవారికి పూజారి దినకరశాస్త్రి ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. భవాని దీక్షాపరులకు, భక్తులకు అన్నదానం చేశారు. పట్టణంలో భవానీలు నగర సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ జగన్మాత అమ్మవారి కరుణాకటాక్షాలతో లోకం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భవాని దీక్షాపరులు గొర్లె నరేష్, లక్ష్మీనారాయణ, గోవింద్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అయ్యప్ప దీక్షాపరుల ఇరుముడి పూజల్లో పాల్గొన్న కొత్వా లపాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో మాల వేసుకొని, 41 రోజుల దీక్ష అనంతరం జరిగిన ఇరుముడి కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ శ్రీగిది యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు త్రివెంకటేశ్వర్లు, భూక్యా కిషన్, భూక్యా శంకర్, గిరిప్రసాద్, వెంకన్న, పాల్గొన్నారు.

## ఇటుకల తయారీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

*ములకలపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:*



మట్టి ఇటుకల తయారీ కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం పరిశీలించారు. నియోజకవర్గ పర్యటనకు వచ్చిన కలెక్టర్ తిరుగు ప్రయాణంలో ములకలపల్లి మండలంలోని రామాంజనే యపురం గ్రామంలో రోశయ్య తయారు చేస్తున్న ఇటుకల కర్మాగారాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం చుట్టూ ప్రహరీ గోడ నిమిత్తం మట్టి ఇటుకలు వాడాలని గతంలో మండల పర్యటనకు విచ్చేసిన సందర్భంలో కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో దమ్మపేట, అశ్వారావుపేట మండలాల పర్యటనకు విచ్చేసిన ఆయన ఇటుకల తయారీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## గురుస్వామిని సన్మానించిన కొల్లు దంపతులు

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*



బూదుకూరి రామారావు (పడవ) గురు స్వామి కొత్తగూడెం నుండి శబరిమలై వరకు సైకిల్ యాత్ర చేయబోతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ కొండలరావు దంపతులు తమ ఇంటికి పిలిపించుకున్నారు. ఈ సందర్భంగా రామారావు స్వామిని సత్కరించి, తమవంతు సహకారం అందించి, సైకిల్ యాత్ర విజయవంతం కావాలని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లు సంతోష్ స్వామి, సతీష్ స్వామి, నాగమణి, మణికంఠ, హంపీ, సోనాక్షి, తాహేర, అక్షయ తదితరులు పాల్గొన్నారు

## పేదలకు సహాయం అందించడంలో స్వచ్ఛంద సంస్థలు ముందుండాలి



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*

మానవసేవే మాధవసేవ అనీ, పేద ప్రజలకు, జీవన భారం పొందుతున్నవారికి సహాయం అందించడంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.శనివారం పాల్వంచ మండలం పరిధిలోని సారేకల్లు గ్రామంలో ఆదివాసీ గిరిజన ప్రాంతాలలో జనహిత ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ బేరా లక్ష్మి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 30 కుటుంబాలకు బ్లాంకెట్లు, స్వెటర్లను కొత్వాల చేతుల మీదగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పేదలకు సేవ చేస్తే దేవుడి కరుణ కలుగుతుందన్నారు. స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శ్రీలక్ష్మి గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ బేరా లక్ష్మి, సభ్యులు రెడ్డిపల్లి స్వప్న, అన్నవరపు నాగ శిరోమణి, వనపర్తి సతీష్, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మాజీ ఎంపీటీసీఉండ్రాతి రవి, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, యాకిరెడ్డి, బీసీ సంఘం రాష్ట్ర నాయకులూ కొదుమూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 3,339 కేసులు పరిష్కారం

*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 14 - ప్రభాతవార్త:*

కొత్తగూడెంలో సివిల్ కేసులు, బ్యాంకు పీఎల్‌సీ కేసులు, సైబర్ క్రైం కేసులు కలిపి మొత్తం 2275 కేసులు పరిష్కారం అయ్యాయి. ఇల్లెందులో పీఎల్‌సీ కేసులు 35లతో కలిసి మొత్తం 240 కేసులు పరిష్కారం అయ్యాయి. భద్రాచలంలో 532 కేసులు, మణుగూరులో 292 కేసులు పరిష్కారం అయ్యాయి.

# ఎండపల్లి గుట్టలను తోడిస్తున్నారుఅక్రమ దందాను నిలిపివేయాలి

*మధిర డిసెంబర్ 14 ప్రభాతవార్త*

మధిర మండల పరిధిలోని ఎండపల్లి గుట్టల్లో అక్రమ తవ్వకాలు నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నా అధికారులు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మదిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు విమర్శించారు. గడిచిన రెండు నెలలుగా ఎండపల్లి గుట్టల్లో అక్రమ క్వారీలు ఏర్పాటు చేసి మట్టితోలకాలను అనుమతి లేకుండా తరలిస్తున్నారని వారు విమర్శించారు. స్థానిక ఎండపల్లి రెవిన్యూ పరిధిలోని రైతులు ప్రజల ఆవేదనల తో కూడిన ఫిర్యాదుతో ఎండపల్లి గుట్టలను తవ్వకాలు నిర్వహిస్తున్న ప్రాంతాన్ని శనివారం పొన్నం,మడుపల్లి నేతృత్వంలో సిపిఎం పార్టీ నాయకులు సందర్శించారు. ఎండపల్లి గుట్టల్లో మట్టితోవ్వకాలు నిర్వహిస్తున్న భారీ యంత్రాలు మట్టిని తరలిస్తున్న భారీ లారీల ను వారు పరిశీలించి విస్మయం వ్యక్తం చేశారు. రాత్రనక పగలనక యిస్టారీతిన మట్టితోవ్వకాలు నిర్వహిస్తున్న ఈ భారీ యంత్రాలకు ఎటువంటి అనుమతులు లేవని లారీలకు కూడా సరైన నెంబర్ ప్లేట్లు కూడా లేని వాహనాలతో మట్టిని



తరలిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు పేర్కొంటున్న ఈ తవ్వకాలకు సంబంధించి ఎటువంటి నిర్దేశితమైన అనుమతుల ఆధారాలు లేవని, స్థానికంగా ఉన్న ఓ క్వారీ యజమాని ఈ తవ్వకాలను నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడని పొన్నం ఆరోపించారు. మండల ప్రజల వారసత్వ సంపదగా ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే వనరుగా ఉన్న ఎండపల్లి సంపదను అక్రమంగా ప్రైవేటు వ్యక్తుల కాంట్రాక్టు పనులకు పక్క రాష్ట్ర పరిధిలోని అభివృద్ధి పనులకు తరలించుకుపోతున్నారని, ప్రజలు రాజకీయ పార్టీలు జరుగుతున్న అక్రమంపై ఫిర్యాదులు చేస్తున్నా మైనింగ్, రెవెన్యూ, ఫారెస్ట్, పోలీసు యంత్రాంగం గాని స్పందించకపోవడం ఆయా శాఖల లోపాయికారి విధుల నిర్వహణకు పరాకాష్టగా ఉన్నదని తీవ్ర విమర్శలు చేశారు. ఈ క్రమంలో రైతుల పంటచేలు, గ్రామాల రైతులు రోడ్డు ప్రక్క ఇల్లు కలిగిన ప్రజలు తీవ్రమైన దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నారని మల్లారం రొంపిమల జాలిమూడి రామచంద్రపురం నెమలి వరకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలను నిలుపుదల చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేకుంటే ఈ దందాను ఎండగట్టేందుకు ప్రజలను సమీకరించి ఉద్యమం నిర్వహిస్తామని ఉన్న వెంకటేశ్వరరావు మడిపల్లి గోపాల్ రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు శ్నీల నరసింహారావు మండల కార్యదర్శి మందా సైదులు పట్టణ కార్యదర్శి పడకంటి మురళి మల్లారం గ్రామ సర్పంచ్ మందడపు ఉపేంద్ర పార్టీ శాఖ కార్యదర్శి షేక్ ఉద్దండు సాహెబ్ కాలసాని కృష్ణ తేలప్రోలు రాధాకృష్ణ లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రూ.21.14 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

*బోనకల్. ప్రభాతవార్త,, డిసెంబర్14*

మధిర నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శనివారం బోనకల్లు మండలంలోని పలు గ్రామాల్లో 21 కోట్ల 14 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాక సందర్భంగా ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం తలపించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారికి మహిళలు మంగళ హారతులు పట్టి, బొట్టు పెట్టి దీవించి దారి వెంట పూలు చల్లుతూ ఆయా గ్రామాల్లో స్వాగతం పలికారు. ప్రజలు చూపించిన ఆదరాభిమానాలకు డిప్యూటీ సీఎం ఆనందాన్ని వ్యక్తం చేశారు. బోనకల్ మండలం ముసికుంట్ల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 60 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. బోనకల్ మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 19.45 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రావినూతల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మాణం



చేయనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గార్లపాడు నుంచి రామాపురం మీదుగా పాతర్లపాడు, గోవిందాపురం, బోనకల్ బ్రాంచ్ కెనాల్ వరకు రూ. 6.70 కోట్ల తో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గోవిందపురం నుంచి పాతర్లపాడు బోనకల్ బ్రాంచ్ కెనాల్ వరకు 4.60 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గోవిందాపురం నుంచి ఇంటర్నేషనల్ స్కూల్ తూటికుంట్ల రోడ్డు వరకు రూ.2.60 కోట్లతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గోవిందాపురం నుంచి పాతర్లపాడు మీదుగా ఇండికేటర్ రెసిడెన్షియల్ స్కూల్ వరకు 2.30 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. గోవిందాపురం నుంచి వల్లాపురం వరకు 3.40



కోట్ల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. బోనకల్ మండలం జానకిపురం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 15 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.బోనకల్ మండలం రాపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బోనకల్ మండలం రొంపిమల్ల గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బోనకల్ తహశీల్దార్ కార్యాలయం పక్కన ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్త్రీ టీ పాయింట్ ను ప్రారంభించారు అదేవిధంగా బోనకల్ చర్చిలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

# స్వామివారికి సర్వాంగాభిషేకాలు

*ఎర్రుపాలెం, డిసెంబర్ 14, ప్రభాతవార్త:*



జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజామున స్వామివారికి సర్వాంగాభిషేకాలు నిర్వహించారు. అర్చకులు స్వామివారికి పండ్లరసాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఉదయం ఏడుగంటల నుంచి భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. జమలాపురం గ్రామంతోపాటు పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. పలువురు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పౌర్ణమి సందర్భంగా పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి పల్లకి సేవగా మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ గిరిప్రదక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, పర్యవేక్షకులు కె.విజయకుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, రాజీవ్ శర్మ, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# నవ దంపతులను ఆశీర్వదించిన "నందిని"

*మధిర డిసెంబర్ 14 ప్రభాతవార్త*



మధిర పట్టణ రెడ్డి గార్డెన్స్ లో శనివారం జరిగిన మడుపల్లి గ్రామానికి చెందిన యలమద్ధి రాము,కృష్ణవేణి దంపతుల కూమార్తె సాయి రమ్య సాయి ప్రణయ్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన అమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ ..మల్లు నందిని విక్రమార్క. ఆమెతోపాటు విశ్రాంత జిల్లా వైద్య శాఖ అధికారి అనిమల్ల కొండలరావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సూరంశెట్టి కిషోర్, వేంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాటిబండ్ల సత్యంబాబు, మల్లాది వాసు, కరివేద సుధాకర్ తోపాటు పలువురు పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# గాడ్సేల పాలనలో... గాంధేయ మార్గం సాధ్యమా!...



*.చింతకాని...డిసెంబర్ 14 ప్రభాత వార్త.*

...గాడ్సేల పాలనలో గాందేయ మార్గం అనుసరించడం సాధ్యం కాదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. శనివారం చింతకాని మండలం బస్వాపురంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన మాట తప్పాయని అన్నారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలు రద్దు చేస్తామని చెప్పి నేటికీ రద్దు చేయలేదు అన్నారు. ఢిల్లీ హర్యానా సరిహద్దుల్లో నిరసన తెలియజేస్తున్న రైతులను అడ్డుకుంటున్నారని హంగర్ స్ట్రైక్ చేస్తున్న రైతు నాయకుడు జగ్ జిత్ సింగ్ దల్లే వాల్ ఆరోగ్య పరిస్థితి క్షీణించిందన్నారు దీనిపై అత్యున్నత న్యాయస్థానం రైతులు గాంధేయ మార్గంలో ఆందోళన నిర్వహించమని చెప్పడం ప్రస్తుత గాడ్సే వారసుల పాలనలో సాధ్యమా అన్నారు. వ్యవసాయ సాగువ్యయం పెరగడంతో రైతులు నష్టాలపాలయ్యారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా రైతులందరికీ రుణమాఫీ చేయాలని, తక్షణమే రైతు భరోసా అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు అమలుకు పొంతన లేదన్నారు. నాగిలిగొండలో జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేపూరి రవీంద్రబాబు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు . వందనంలో జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కోశాధికారి కూచిపూడి రవి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు మార్గం శ్రీను బసాపురం గ్రామ కార్యదర్శి బద్దల నరసింహారావు మామిడాల యాలాద్రి , నరసింహారావు, పదిమల వెంకట నర్సయ్య ఆవుల మంగయ్య అమర్లపుడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన భట్టి

*మ ధిర డిసెంబర్ 14 ప్రభాతవార్త*



మధిర మండల పరిధిలోని రొంపిమల్ల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క శనివారం భూమి పూజ చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షల తో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. ఇప్పటివరకు ఈ గ్రామ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించిన డిప్యూటీ సీఎం, ఈ గ్రామం నుండి ఎండపల్లి వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రియల్ పార్క్ వరకు రూ. కోట్లనిధులతో రహదారి నిర్మాణాన్ని కి నిధులు మంజూరు చేయగా ఆ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. అలాగే ఇండస్ట్రియల్ పార్క్ వద్ద ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభుత్వం పారదర్శకమైన రీతిలో మోలిక వసతులను కల్పించి పరిశ్రమలను నెలకొల్పేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సుప్రసిద్ధ నెమలి పుణ్యక్షేత్రానికి రొంపిమళ్ళ గ్రామం మీదుగా మల్లారం, జాలిముడి, రామచంద్రపురం, గ్రామాల మీదుగా నెమలి వరకు రహదారి విస్తరణ పనులకు నిధులను కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు పలువురు అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, రొంపిమల్ల గ్రామ కాంగ్రెస్ నాయకుడు గొల్లమందల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి పిల్లలు, ధనవంతుల పిల్లల్లా చదవాలి

## పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడేలా కామన్ డైట్ అమలు
## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
## 40 శాతం డైట్ చార్జీలు, 250 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఇందిరమ్మ ప్రభుత్వం
## 5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం
## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి పొంగులేటి

*ఖమ్మం, బ్యూరో డిసెంబర్ 14, ప్రభాత వార్త :*

పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శనివారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం, మహ్మదాపురం లోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, అధికారులు బ్యాండ్ వాయిస్తూ, పూలతో ఘనంగా స్వాగతం పలికారు.ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను మంత్రి ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదోని పిల్లలు కూడా ధనికుల పిల్లల్లా చదవాలని, పేదోని పిల్లల కోరికలు తీరేలా ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచిందన్నారు. ప్రభుత్వానికి అదనంగా సుమారు 500 కోట్ల భారం పడుతున్నప్పటికి, దీనిని భారంగా కాక, బాధ్యతగా చేశామని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తున్నామన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం పేదవారి పిల్లలను పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలో హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు నలబై శాతం కాస్మొటిక్ చార్జీలు 250 శాతానికి పెంచామని అన్నారు.డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 150 కోట్ల రూపాయల తో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేస్తున్నట్లు, అన్ని సదుపాయాలు ఇంటర్నేషనల్ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు.52 నుంచి 54 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు ఈ సంవత్సరం బడ్జెట్ లోనే నిధులు కేటాయించుకున్నామని, త్వరలోనే నిర్మాణాలు చేపడతామని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో కొన్ని చేసాం, ఇంకా కొన్ని చేయాల్సి ఉందని, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల ఇబ్బందులు కలిగాయని, అన్ని చక్కదిద్దుకొని, ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తామన్నారు.అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళల ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యం కి పెద్దపీట వేశామని మంత్రి తెలిపారు. ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదవారికి 10 లక్షల ఉచిత వైద్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న గత ప్రభుత్వం వదిలేసిన ప్రాజెక్టు లను పూర్తి చేస్తున్నామని అన్నారు.ఖర్చు పెట్టె ప్రతి రూపాయి పేదవారికి చెందే విధంగా అధికారులు సహకరించాలని, పెంచిన డైట్, కాస్మొటిక్ చార్జీలు సద్వినియోగం చేయాలని మంత్రి అన్నారు.విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, స్వంత పిల్లలా చూసుకోవాలని మంత్రి తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపుతో పాటు, కిచెన్ మేనేజ్మెంట్ పై దృష్టి పెట్టిందన్నారు. దశల వారిగా 3 నెలలు సిబ్బందికి కిచెన్, స్టోరేజ్ నిర్వహణపై శిక్షణ ఇస్తామన్నారు. తల్లిదండ్రులు సంతృప్తి గా వుండేలా, పిల్లలు బాగుగా వుండేలా కృషి చేస్తామని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పిల్లలతో కలిసి భోజనం చేశారు.అంతకుముందు మంత్రి, పాఠశాలలో సిద్ధం చేసిన వంటలను పరిశీలించారు. స్టోర్ రూమ్ పరిశీలించారు. సామాగ్రి ఎన్ని రోజులకు వస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రుడ్లను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పాఠశాల భవన పనులను పరిశీలించారు. రూ. 5 కోట్లతో జి ప్లస్ 3 గా నిర్మిస్తున్న పాఠశాల కాంప్లెక్, ప్రిన్సిపాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ రూమ్ ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యతలో రాజీ లేకుండా, అగ్రిమెంట్ సమయంలోగా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. పాఠశాల కాంపౌండ్ నిర్మాణం పూర్తి చేయాలని, సుందరీకరణ, జనరేటర్, ఆర్వో ప్లాంట్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, సిఇ శంకర్, డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఇఇ తానాజీ, తహసీల్దార్ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏ.ఎస్.రావు అవార్డ్స్ 34వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ లో హార్వెస్ట్ విద్యార్థుల ప్రతిభ

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 14, ప్రభాత వార్త:*

విద్యార్థినీ, విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచిని, విజ్ఞానాన్ని వెలికితీసేందుకు ప్రతీయేట ప్రతిష్టాత్మకంగా నిర్వహించే డా ఎ.ఎస్.రావు అవార్డ్స్ కౌన్సిల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ 2024లో తమ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని హార్వెస్ట్



గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం తెలిపారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా ఉన్న పలుపాఠశాలల 9,10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు ఖమ్మంలో జనవరిలో నిర్వహించిన 34వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్లో పాల్గొన్నారని వారు వివరించారు. ప్రముఖంగా సంబంధిత పరీక్షలో గణితం, జీవశాస్త్రం, భౌతిక మరియు రసాయన శాస్త్రాలకు సంబంధించిన పలు ప్రశ్నలు ఉంటాయని వారు వివరించారు. డిసెంబర్ 1వ తారీఖున నిర్వహించిన పరీక్ష ఫలితాలు శుక్రవారం విడుదలవగా, తమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి వరుణ్ శ్రీచైతన్య ద్వితీయస్థానం, కె.రిషిత్ నాలుగవ స్థానం, హిమవర్షిని అరవ స్థానం సాధించారన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొత్తం 99 మందిని ఎంపిక చేయగా తమ విద్యార్థినీ, విద్యార్థులే 18మంది రెండవ రౌండుకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో విజృంభించిన సర్వజ్ఞ విద్యార్థులు

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 14, ప్రభాత వార్త:*

ఈనెల 11 నుంచి 13 వరకు జరిగిన సీఎం కప్ పోటీలలో, పల్లె నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్ నిర్వహించిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ అండర్ 14 , 17 ఫుట్బాల్ , షటిల్ పోటీలలో




సర్వజ్ఞ విద్యార్థులు విజయకేతనాన్ని ఎగరవేశారు. అండర్ 14 , 17 ఫుట్ బాల్ లో జస్మిత, నేహమాదూరి, లాస్య, ఆశ్వక్, ప్రహర్ష, శశాంక్, రాహుల్, అఖిల్, మహిధర్, శ్రీనాథ్, తనీష్, శ్యామ్ విద్యార్థులు మొదటి స్థానాన్ని సాధించారు. అదేవిధంగా షటిల్ అండర్ 14 , 17 లో సింగిల్స్ లో వర్షిత్, లుకేష్, శ్రీనివాస్, శ్రీకర్, శ్రీనాథ్ విద్యార్థులు రెండవ స్థానాన్ని సాధించగా, కేతన్ , చరణ్ డబుల్స్ మొదటి స్థానాన్ని సాధించి బంగారు పతకాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ బంగారు పథకాలు సాధించిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె. నీలిమ క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 14 ప్రభాత వార్త*

తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరిష్ చంద్ర ఆధ్వర్యంలో తెలుగుజాతి గుండెచప్పుడుశ్రీ నందమూరి తారక రామారావు సినీ సినీ వారసత్వానికి 75 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా విశ్వ విఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ డా. శ్రీ నందమూరి తారక రామారావు అపూర్వ సినీ ప్రయాణాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మాజీ ఎమ్మెల్సీ బాలసానిలక్ష్మీనారాయణ, విచ్చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరము కేకును కట్ చేసి ఎన్టీఆర్ గారితో పాటు పార్టీకి సేవలందించిన సీనియర్ టి.డి.పి క్యాడర్ నాయకులు,కార్యకర్తలకు సన్మానించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీ రామారావు చేసిన సేవలను గుర్తుతెచ్చుకొని కొనియాడారు, రెండు రూపాయలకే కిలోబియ్యం పథకాన్ని ఆరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రవేశపెట్టిన మొట్టమొదటి ఘనత ఎన్టీ రామారావుకి దక్కుతుందని అన్నారు. ఈ పథకాన్ని ఇప్పటికీ ఏ ప్రభుత్వం వచ్చినా దాన్ని కొనసాగింపు చేస్తున్నారని ఏ ప్రభుత్వము వచ్చిన తీయజాలరని అన్నారు. ఆరోజు ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుఅని పేద ప్రజలకు సేవ చేయడానికి నేను రాజకీయాలకు వచ్చానని ఆరోజు ఎన్టీరామారావు అన్న మాటలను ఈరోజు నేతలు గుర్తు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లాది హనుమంతరావు, మంద వెంకటనారాయణ, ఓర్స్ కృష్ణ, తలపనేని జయరాం, మందపల్లి కోటి, చంద్ర రవికుమార్, చెరుకూరు చలపతిరావు, మందడపు సుధాకర్, హనుమంతు రెడ్డి, కుతుంబక కృష్ణ ప్రసాద్, జహీరా బేగం, కర్నాటి సీతారాములు, దామ శ్రీను, చింతనిప్పు నాగేశ్వరరావు, నాగండ్ల లక్ష్మణ్, నారాయణ రావు, పృద్వి, కూచిపూడి జై, తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తమ హిందీ బోధన కోసం న్యూఇరాఖి లో శిక్షణా తరగతులు

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 14, ప్రభాత వార్త:*

హిందీ ఉపాధ్యాయులకు బోధనా పద్ధతులలో మెళుకువలు నేర్పేందుకు, శిక్షణతో తగిన తర్ఫీదును ఇచ్చేందుకు ప్రముఖ ఉపాధ్యాయ శిక్షకురాలు రామలక్ష్మి రాస్ శనివారం న్యూజరా పాఠశాలలో శిక్షణా తరగతులు నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు హిందీ భాషను సులువుగా నేర్పించేందుకు పద్ధతులను, అలాగే హిందీ భాష యొక్క గొప్పతనం గురించి విశదీకరించారు. తెలుగు మాతృభాష ను కలిగి ఉన్నటువంటి విద్యార్థులకు హిందీ భాష మాట్లాడటంలో, అర్థం చేసుకోవడంలో ఎదుర్కొనే సమస్యల నుంచి అధిగమించి సరళ పద్ధతిలో హిందీ నేర్చుకోవడం ఎలాగో క్రమపద్ధతిలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఐ.వి. రమణారావు, వైరక్టర్ డా+పి. భూమేశ్వరరావు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు హిందీని సులభంగా నేర్చుకునేల చేయడానికి విజువల్స్, రోల్ ప్లేయింగ్, సంభాషణ అభ్యాసం, ఆన్లైన్ లెర్నింగ్ షాట్ఫామ్లను ఉపయోగించడం వంటి పద్ధతుల పై వివరించారు.

## బలమైన ఆహారం తింటేనే పిల్లలు శారీరక, మానసికంగా ఎదుగుతారు : పోలీస్ కమీషనర్ సునీల్ దత్

**ఖమ్మం, డిసెంబర్14, ప్రభాత వార్త:**

బలమైన ఆహారం తింటేనే పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎదుగుతారని పోలీస్ కమీషనర్ సునీల్ దత్ అన్నారు. శనివారం ఖమ్మం అర్బన్ మండలం గొల్లగూడెం రోడ్ లోని తెలంగాణ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ డైట్ కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఆహార పదార్థాలు, కూరగాయలు, పచ్చళ్ళు, సరుకులను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి పిల్లల సౌకర్యాలను అదే విధంగా విద్యా బోధన గురించి సిపి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, అనవసరమైన ఫోన్ కాల్స్, మెసేజ్ లింకులు ఓపెన్ చేయకూడదని, మన ఫోన్, బ్యాంక్ అకౌంట్ సైబర్ నేరగాళ్ళకి చిక్కుతుందని దాని ద్వారా మన అకౌంట్ లో వచ్చే డబ్బులు పోతాయని అన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు నిరంతరం 247 రోజులు మీ సేవలో ఉంటారని, ఎవరికైనా ఆపద కలిగితే డయల్ 100, సైబర్ నేరాల కు1930 కు ఫోన్ చేయాలని సిపి తెలిపారు. మాదకద్రవాల వాడకం వలన జరిగి నష్టాలను గురించి వివరిస్తూ, భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల జోలికి వెళ్లకూడదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ మహిళా స్కూల్, కాలేజీ రెసిడెన్షియల్ ప్రిన్సిపల్ సీతామాలక్ష్మి, అర్బన్ సీఐ భాను ప్రకాష్, ఉపాధ్యాయులు, ఆర్ఐ వహీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా టి పి టి ఎఫ్ బైక్ ర్యాలీ

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధిఖమ్మం :**

విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె దీక్షా శిబిరానికి టి పి టి ఎఫ్ సంఘం నుండి 100 బైకులతో బైక్ ర్యాలీ తీసి మద్దతు తెలిపి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పద్మ, జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ పే స్కేలు ను ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఉన్నందున వెంటనే ప్రకటించాలని లేనియెడల దశలవారీగా ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. అదేవిధంగా పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వైవి రావు మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్య పరిష్కారం అయ్యేవరకు వారి ఉద్యమంలో తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. నిన్న యాక్సిడెంట్ లో చనిపోయిన జనగామ జిల్లా మెసెంజర్ మరిపల్లి యాకయ్య కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఝాన్సీ సౌజన్య ,జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులలో ఇప్పటికే చాలామంది అనేక రకాలుగా చనిపోతున్న ప్రభుత్వం అంత్యక్రియలకు కూడా ఒక రూపాయి ఇవ్వకపోవడం దారుణమని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి , ఆ కుటుంబానికి పది లక్షలు జీవిత బీమా తో పాటు, ఆ కుటుంబంలో ఒకరికి మెసెంజర్ ఉద్యోగాన్ని ఇవ్వాలని, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు పి ఆర్ టి యు సీనియర్ నాయకులు హుస్సేన్ రత్నకుమార్ టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి పాల్గొన్నారు.



## ఖాళీగా వున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ పోస్టులను భర్తీ చెయ్యండి..

**ఖమ్మం లీగల్:**

శనివారం సాయంత్రం బోనకల్ మండలం జానకిపురం గ్రామంలో డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రామార్క ను కలిసి వినతిపత్రం అందజేసిన న్యాయవాది దిలీప్ చౌదరి తాళ్లూరి.. గత 6 నెలలుగా ఖాళీగా వున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్, మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఖమ్మం కోర్టుల్లో ఖాళీగా వున్న సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మరియు అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులకు అదనపు అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ మరియు అడిషనల్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ పోస్టులను కూడా కాల్ ఫర్ చెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా వినతి పత్రం అందజేయగా డిప్యూటీ చీఫ్ మినిస్టర్ భట్టి గారు సానుకూలంగా స్పందించి పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.. అలాగే అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్ డ్రాఫ్ట్ తయారు చేసినందుకు భట్టి గారికి కృతజ్ఞలు తెలియచేసారు..



## చెరకు టన్ను కు రూ 1000 బోనస్ అందించాలి ...

### మంత్రి తుమ్మలకు చెరకు రైతు సంఘం వినతి

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధిఖమ్మం :**

రాష్ట్ర ప్రభుత్వం చెరకు టన్నుకు బోనస్ రూ.1000 అందించాలని శనివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ చెరకు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు.. తెలంగాణ రాష్ట్రంలో చెరకు సాగు రైతులకు గిట్టుబాటు కాకపోవడంతో 2014లో 1.5 లక్షల ఎకరాల విస్తీర్ణం నుంచి 30 వేల ఎకరాల విస్తీర్ణం కి తగ్గిపోయిందన్నారు . 2014 లో 11 షుగర్ ఫ్యాక్టరీలు రన్నింగ్ లో ఉంటే నేడు 7 షుగర్ ఫ్యాక్టరీలు రన్నింగ్ లో ఉండి, నెల రోజులు కూడా క్రషింగ్ చేసే పరిస్థితి లేదు అన్నారు., 202324 క్రషింగ్ సీజన్లో తెలంగాణ రాష్ట్రం లో 17,24,190 టన్నుల చెరకు 7 ఫ్యాక్టరీల్లో క్రషింగ్ అయిందని , టన్ను కు రూ1000 బోనస్ ప్రకటించి చెరకు రైతులను ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు లోపు ఇస్తే సరిపోతుంది అన్నారు. తెలంగాణ లో చెరకు సాగు ద్వారా చెరకు ఉప ఉత్పత్తులు వలన రాష్ట్ర ప్రభుత్వం కు 1,000 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని వివరించారు. అందులో 20 శాతం చెరకు రైతులకు ప్రోత్సాహం కింద తిరిగి బోనస్ రూపంలో చెల్లించాలని సూచించారు. చెరకు సాగుకు అవసరమైన యాంత్రీకరణ ,డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం చెరకు ధరకు షుగర్ రికవరీ 8.5 నుంచి 10.25 పెంచడం వల్ల దక్షిణాది రాష్ట్రాల చెరకు రైతులకు తీరని ఆర్థిక నష్టం వాటిల్లిందని అన్నారు. 8.5 రికవరీ పద్ధతిలో ధర నిర్ణయం చేయాలని అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చేసి దక్షిణాది రాష్ట్రాల ప్రభుత్వాలు సహకారంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత చెరకు పరిశ్రమలు మూతపడ కుండా చూడాలని విజ్ఞప్తి చేశారు . మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చెరకు పంట సాగు ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ శాఖ పరిధిలో ఉందని త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాతా భాస్కరరావు, చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మ చ్చ నరసింహారావు, యనమద్ది లెనిన్, పొన్నగాని భాస్కర్, మాదపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.






## పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ పరికరాలు అందజేత ఖమ్మం కార్పొరేషన్

**డిసెంబర్ 13 ప్రభాత వార్త :**

నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ పరికరాలను 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల నరేందర్ మాట్లాడుతూ...నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న కృషి అనిర్వచనీయమన్నారు. అలాంటి వారి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, వారు ఆరోగ్యంగా ఉంటేనే స్వచ్ఛ ఖమ్మం సాధ్యపడు తుందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల కోసమే రక్షణ పరికరాలైన గ్లౌజులు, బూట్లు, ఇతర దుస్తులు అందించడం జరుగుతుందన్నారు. వీటిని ఉపయోగించుకొని పారిశుద్ధ్య కార్మికులు పనిచేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పనిచేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్రబాబు పాల్గొన్నారు.



## వాకర్స్ పారడైజ్ ను సందర్శించిన మేయర్

**ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 13 ప్రభాత వార్త**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల వాకర్స్ పారడైజ్ ను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ సందర్శించారు. మార్నింగ్ వాకర్స్ తో మాట్లాడి వారి సమస్యలనుఅడిగితెలుసుకున్నారు వాకింగ్ ట్రాక్పై ఒక



లేయర్ మట్టి వేయాలని వాకర్స్ కోరగా అలాగే చుట్టూ పెన్సిన్స్ కూడా పకడ్బందీగా ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో నాటిన కోను కార్పస్ మొక్కలను తీసేసి వేరే మొక్కలు నాటాలనివారు అడిగిన వెంటనే వేరే మొక్కలను నాటటం జరిగింది. ఐలాండ్ లో గల పంచతత్వ ట్రాక్కుసందర్శించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన ఈ పంచతత్వ పార్క్ ఉపయోగంలో ఉండాలని, అక్కడక్కడ కూర్చునేందుకు సిమెంట్ బల్లలను ఏర్పాటు చేయాలని అన్నారు. వాకర్ పేరడైజ్ లకారం ట్యాంక్ బండ్ మధ్యలో ఉన్న వాగుని శుభ్రపరిచేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక ఏ ఈ శ్రీనివాస్ సరిపుడి సతీష్ తదితరులు ఉన్నారు.

## జర్మని జంటను కలిపిన జాతీయ లోక్ అదాలత్

**ఖమ్మం లీగల్**

శనివారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ గారు, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి గార్లు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి తదుపరి పరీక్షల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని అభిలషించారు. కార్యక్రమంలో ఇంటి బ్రాంచ్ ఇంచార్జ్ జి.ఉమామహేశ్వరరావు, కె. నాగరాజు, సైన్స్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..




# విద్యార్థులు ఉన్నతశిఖరాలను అధిరోహించాలి

**- కొత్త డైట్‌మెనూను ప్రారంభించిన టీజీ టీడబ్ల్యుయూఆర్‌జేసీ(బాలికల) ప్రిన్సిపాల్ బి.రాణి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్14 :*

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మణుగూరు టీజీ టీడబ్ల్యుయూఆర్‌జేసీ(బాలికల) ప్రిన్సిపాల్ బి.రాణి అన్నారు. ఆమె శనివారం మణుగూరు మండలం లంకమల్లారంలోని టీజీ టీడబ్ల్యుయూఆర్‌జేసీ (బాలికల)లో రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా



ఏర్పాటుచేసిన కొత్త డైట్‌మెనూను ప్రారంభించి మాట్లాడారు. 5వ తరగతి నుంచి పీజీ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు అన్ని సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు గతంలో ఉన్నదాని కంటే ప్రస్తుత ప్రభుత్వం 40శాతం పెంచిందన్నారు. ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకొని పట్టుదలతో చదువుకోవాలన్నారు. ప్రతిఒక్క టీచరు, లెక్చరర్ పిల్లల విద్యాభివృద్ధికి పాటుపడాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు, లెక్చరర్లు సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రతిభ, జూనియర్ వైస్‌ప్రిన్సిపాల్ సుజాత, రమ్య, అరుణ, పంచాయతీ సెక్రెటరీ కిరణ్, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ హరిత గృహాల పోటీలకు ధరఖాస్తుల ఆహ్వానం

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్14 :*



సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 20న మణుగూరు ఏరియాలో నిర్వహించనున్న ఉత్తమ హరిత గృహాల పోటీ కొరకు సింగరేణీయుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియా పీవీకాలనీ, బంగ్లాస్ ఏరియాలోని కంపెనీ క్వార్టర్ల నందు ఉత్తమ హరితగృహాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఈ నెల 20న కమిటీ సభ్యులు ఏరియాలో పర్యటించనున్నట్లు తెలిపారు. పచ్చదనం, పరిశుభ్రతతో కళకళలాడే ఉద్యోగుల గృహాలలో అత్యుత్తమైన గృహాలను ఎంపిక చేసి ఈ నెల 23న బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల సింగరేణి ఉద్యోగులు తమపేర్లను ఈ నెల 19లోపు జీఎం కార్యాలయంలోని పర్యావరణ విభాగంలో నమోదుచేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు ఏరియా పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, 8332974977 నెంబరుకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లసర్వే

**- మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్14 :*



ఇందిరమ్మ ఇండ్లసర్వే పారదర్శకంగా, పేదల లబ్ధిచేకూరేలా నిర్వహించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారని, వారి ఆదేశాలమేరకు ఇందిరమ్మ ఇండ్లసర్వేలో పాల్గొని సహాయసహకారాలు అందిస్తున్నామని మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ అన్నారు. ఆయన శనివారం మండలంలోని సమితిసింగారం, మద్దులగూడెం, ఓల్డ్‌పోలీస్‌కాలనీ, వాగుమల్లారం గ్రామాలలో సర్వేలో పాల్గొని అధికారులకు సహాయసహకారాలు అందజేయడం జరిగిందన్నారు. అన్నివర్గాలపేదలకు న్యాయం జరిగేలా తప్పులులేకుండా సర్వే జరగాలని అదే ఎమ్మెల్యే పాయం లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితిసింగారం గ్రామపంచాయతీ ఇందిరమ్మకమిటీ సభ్యులు గణేష్‌రెడ్డి, కలబోయిన మాధవరావు, మాదాడి రాజేష్, గద్దల ఆదిలక్ష్మి, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు రహీంపాష తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో నూతన మెనూ ప్రారంభం

*అశ్వాపురం, డిసెంబర్ 14, ప్రభాతవార్త.*

మండల పరిధిలోని మిట్టగూడెం లో వున్న గిరిజన సంక్షేమ బాలుర డిగ్రీ కళాశాల లో నూతన మెనూ కార్యక్రమాన్ని శనివారం కళాశాల ప్రిన్సిపాల్ ఆకోజు స్వప్న ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ ఐ లావణ్య, భారజల కర్మాగార ఉద్యోగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల డైట్ చార్జీల పెంపు పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం పట్ల వారు చదువులో మెరుగైన ఫలితాలు సాధిస్తారని, మారుమూల ప్రాంతాల నుండి కళాశాలకు వచ్చే విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం పట్ల చదువుతోపాటు అన్ని రంగాలలో రాణిస్తారని తెలిపారు. కళాశాల బోధన, బోధనే తర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇచ్చిన అన్నిహామీలు అమలుచేయాలి

**- రైతు రుణమాఫీ పూర్తిచేసేవరకు పోరాటం**

**- సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్14 :*



రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలు అమలుచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన శనివారం స్థానిక శ్రామికభవన్‌లో ఏర్పాటుచేసిన మండలకమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతురుణమాఫీ పూర్తిచేసేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించి అర్హులైన ప్రతిఒక్క పేదకుటుంబానికి న్యాయం చేయాలన్నారు. రాష్ట్రప్రభుత్వం రుణమాఫీ పూర్తైందని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నాలుగు విడతలుగా రుణమాఫీ చేసినప్పటికీ 50శాతం కూడా జిల్లాలో రుణమాఫీ జరగలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరుగ్యారెంటీలను తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేశారు. రైతులకు కొత్తరుణాలు అందజేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, కొడిశాల రాములు, సత్రపల్లి సాంబశివరావు, డి.లెనిన్‌బాబు, నాగమణి, రాజు, పద్మ, గౌరి, భీమయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి 38మందికి ఉచిత కంటిఆపరేషన్లు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్14 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో శనివారం రామానుజవరం గ్రామపంచాయతీలోని కొండాయిగూడెం, శ్రీకృష్ణాపురం, రామానుజవరం, అయోధ్యనగర్ గ్రామాలకు చెందిన 38మందికి ఉచితంగా కంటిఆపరేషన్లు చేయించినట్లు కంటివైద్యనిపుణులు డాక్టర్ సంజీవరావు తెలిపారు. సింగరేణి సంస్థ యాజమాన్యం కంటిఆపరేషన్లు చేయించుకున్నవారికి ఉచితంగా మందులతో పాటు భోజన, రవాణా సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా ఆస్పత్రి డీవైసీఎంవో మేరీకుమారి, వైద్యసిబ్బంది ఉషారాణి, పూర్ణచందర్, రవి, గిరిప్రసాద్, ఇందుప్రియ, కుమార్, దుర్గాప్రసాద్, రామానుజవరం మాజీ సర్పంచ్ బాడిశ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్14 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం కరకగూడెం మండలానికి చెందిన కొమరం సత్యనారాయణ, ఈసం రవీందర్, పినపాక మండలానికి చెందిన ఉపేందర్‌రెడ్డి, వీరగాని కల్పనలకు రాష్ట్రప్రభుత్వం ద్వారా మంజూరైన నగదుచెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం దివ్యాంగులు మనోధైర్యం కోల్పోకుండా ఆర్థికసహాయంగా ఒకొక్కరికి రూ.50వేలు అందజేస్తుందన్నారు. ఈ ఆర్థికసహాయం ద్వారా ఏదైనా వ్యాపారం పెట్టుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం తహశీల్దార్ నాగప్రసాద్, పినపాక మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం, కరకగూడెం మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎర్రా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహం సందర్శించిన తాసిల్దార్,ఎంపిడివో

*పినపాక ప్రభాత వార్త, డిసెంబర్14.*

మండల పరిధిలోని ఐలాపురం గిరిజన గురుకులం, ఎల్చిరెడ్డిపల్లి ఏజిహెచ్ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాల,ఎస్సీ, ఎస్టీ,బీసీ హాస్టల్లో కొత్తగా ఏర్పాటు చేసిన డైట్ మెనూను తాసిల్దార్ అద్దంకి నరేష్,ఎంపిడివో రామకృష్ణ ప్రారంభించారు. పిల్లలతో కలిసి వారు భోజనం చేశారు.విద్యార్థులు, తల్లితండ్రులతో జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.ఐదవ తరగతి నుంచి పిజీ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు అన్ని సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ చార్జీలు,కాస్మెటిక్ చార్జీలు గతంలో ఉన్నదానికంటే 40 రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని ఈ సదవాకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో సంక్షేమ పాఠశాలలు,వసతి గృహాలు మరింత బలోపేతం అవుతాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని అన్నారు.అన్ని పాఠశాలలో,కళాశాలలో విద్యాపరంగా పిల్లల అభివృద్ధికి టీచర్లు,లెక్చరర్లు పాటుపడాలని,ఉన్నత విద్యా ప్రమాణాలు పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లితండ్రులు,కళాశాల టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పోషకాహారం అందించడమే లక్ష్యంగా మెనూ చార్జీల పెంపు

### -నూతన మెనూ ప్రోగ్రాంను ప్రారంభించిన ఛైర్మన్,డీఎస్పీ

ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు పోషకాహారం అందించడమే లక్ష్యంగా 40శాతం మెస్‌చార్జీలను పెంచిందని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నూతన మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించిన నేపథ్యంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు ఇల్లెందులో శనివారం ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, డీఎస్పీ చంద్రబాను, జీసీసీ మేనేజర్ నర్సింహారావు నూతన మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు.





ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో మెస్ ఛార్జీలను 40శాతం పెంచిందన్నారు. ఏడు సంవత్సరాల తర్వాత మెస్ చార్జీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెంచిందన్నారు. ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం పెంచాలనే సదుద్దేశ్యంతో విద్యార్థులకు మెరుగైన పోషకాహారం అందించాలనే దృఢ నిశ్చయంతోనే ఈ మెస్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. మెస్ చార్జీలతో పాటుగా కాస్మోటిక్ చార్జీలను సైతం పెంచిందన్నారు. అనంతరం నూతన మెనూ ప్రకారం తయారు చేసిన భోజనాన్ని విద్యార్థులతో కలిసి చేశారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్, గోడౌన్ సెక్రటరీ, హాస్టల్ వార్డున్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏజెన్సీప్రజలకు అందుబాటులో సాయికార్తికేయ డెంటల్ క్లినిక్

ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):

ఇల్లెందు ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించాలనే సదుద్దేశ్యంతో ఇల్లెందువాసి దంతవైద్య నిపుణురాలు పసుమర్తి సాయి చరిష్మా సాయి కార్తికేయ డెంట్, ఫాలీ క్లినిక్‌ను ప్రారంభించడం శుభపరిణామమని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, డీఎస్పీ చంద్రబాను అన్నారు. శనివారం పట్టణంలోని ఆమ్‌బజార్ మానసల్యాబ్ ఎదురుగా నూతనంగా వైద్యశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజలు దంతవైద్యం నిమిత్తం ఖమ్మం, కొత్తగూడెం,



హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్తూ ఇబ్బందులకు గురవుతున్నారని అంతేకాకుండా ఆర్థికంగా వేలది రూపాయలను ఖర్చుచేస్తున్నారని తెలిపారు. ఏజెన్సీప్రాంతమైన ఇల్లెందులో మల్టీస్పెషాలటీ వైద్యశాలలు అందుబాటులోకి రావడం హర్షణీయమన్నారు. ఇల్లెందు పట్టణానికి సుపరిచితుడైన పసుమర్తి లక్ష్మణ్‌రావు కుమార్తె పసుమర్తి సాయిచరిష్మా వైద్యురాలిగా ఇల్లెందు ప్రాంత ప్రజలకు వైద్యసేవలందించేందుకు ముందుకు రావడం గొప్పవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు సిపి బత్తుల సత్యనారాయణ, వైస్ ఛైర్మన్ జానీపాషా, వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతికిరణ్, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వర్‌రావు, నరేంద్రుల అనుబాబు, మెడికల్‌షాపు యజమానులు, కాంగ్రెస్ నాయకులు చిట్టిబాబు, పింగళి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 240కేసులు పరిష్కారం

ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):

మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని న్యాయమూర్తి కీర్తి చంద్రికరెడ్డ శనివారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గమని కక్షిదారులు క్షణికావేశంలో పెటుకున్న పోలీసు కేసులు రాజీపడదగిన మనోవర్తి, గృహహింస, చెక్‌బౌన్స్, ప్రామిసరీ నోటుకేసులకు సంబంధించి ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజీ కుదుర్చుకున్నట్లైతే ఇరు వర్గాలు గెలిచినట్లేనని అన్నారు. దీని వల్ల కక్షి దారులకు ఎంతో సమయాన్ని, డబ్బును



ఆదాచేసుకోవచ్చని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో కేసు కొట్టివేస్తే పై కోర్టులకు వెళ్లి అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. గ్రామాల్లో పెద్దమనుషుల సమక్షంలో రాజీ కుదుర్చుకుని అగ్రిమెంట్లు చేసుకుంటే వాటికి చట్టబద్ధత ఉండదని అన్నారు. లోక్ అదాలత్‌లో రాజీ పడితే చట్టబద్ధత ఉంటుందని స్పష్టం చేశారు. కక్షి దారులు పంతాలకు పోకుండా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో క్రిమినల్ కేసులు-79, మనోవర్తి కేసులు-3, గృహహింస-1, ఎస్.టి.సి కేసులు-116, పి.ఎల్.సి కేసులు-35, సివిల్ కేసులు-6 పరిష్కరించబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వర్‌రావు, సంయుక్త కార్యదర్శి కీర్తికార్తీక్, సీనియర్ న్యాయవాది పి.బాలకృష్ణ, జూనియర్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## వల్లభాయ్ పటేల్ విగ్రహ ప్రతిష్ఠ పనులను పూర్తి చేయాలి



ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):

ఇల్లెందు పట్టణంలోని ఆమ్‌బజార్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహ ప్రతిష్ఠ పనులను ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు శనివారం పరిశీలించారు. వల్లభాయ్ పటేల్ వర్థంతి సందర్భంగా పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. రోడ్డు పనులలో బాగంగా పటేల్ విగ్రహాన్ని తొలగించారు. మరల విగ్రహాన్ని ప్రతిష్ఠాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతికిరణ్, కౌన్సిలర్ ఆజామ్, సిరిమల్లె రాజు, నరేంద్రుల అనుబాబు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు వెల్‌బేబీ షో పోటీలు

ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త):



సింగరేణి ఇల్లెందు ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు ఈ నెల 17వ తేదీన వెల్ బేబీషో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం వీసం కృష్ణయ్య తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి వైద్యశాల ఆధ్వర్యంలో వైసీవోఏ క్లబ్ నందు ఈ వెల్ బేబీ షో పోటీలను 5సంవత్సరాలలోపు చిన్నారులకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే పిల్లలతో పాటు డేటాఫ్ బర్త్ సర్టిఫికేట్, ఇమ్యునైజేషన్ వివరాలు, ఉద్యోగి ఐడీ కార్డుతో హాజరుకావాలని తెలిపారు. సింగరేణి దే దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పోటీలను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్న యువకుడు

జూలూరుపాడు, డిసెంబర్ 14 - (ప్రభాతవార్త):

రామచంద్రపురం గ్రామానికి చెందిన ఈసం గోవర్దన్ (18) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అయితే గత కొంతకాలంగా తన తండ్రి ఈసం రాము మద్యానికి బానిసయ్యి తన ఆలన పాలన బాగోగులు చదువు గురించి పట్టించుకోవడంలేదని కోపంతో గత కొంత కాలం క్రితం తన అమ్మమ్మగారిల్లు అయిన పడమట నర్సాపురం గ్రామానికి వెళ్లి వారి వద్దనే ఉంటున్నాడు.



ఈ క్రమంలోనే తన ఆలనా పాలన బాగోగుల గురించి ఎవరు పట్టించుకోవడంలేదని తీవ్ర మనోవేదనకు గురై జీవితంపై విరక్తి కలిగి శుక్రవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ హుక్కుకు చీరతో ఉరి వేసుకుని మరణించినాడని మృతుడి తల్లి ఈసం వెంకటలక్ష్మీ ఫిర్యాదు ఇవ్వగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ కోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కృష్ణయ్య మరణం బాధాకరం

జూలూరుపాడు, డిసెంబర్ 14 - (ప్రభాతవార్త):



సిపిఐ ఎం ఎ ల్ మాస్ లైన్ నాయకులు కృష్ణయ్య మరణం బాధాకరమని, పాపకొల్లు లో ఆయన మృతదేహానికి పూలమాలవేసి సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు నివాళులర్పించారు, అనేక ప్రజా ఉద్యమాల్లో, పాల్గొని నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు కమ్యూనిస్టు పార్టీలో ఉండి తన వంతు కృషి చేశారని వారి మరణం ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమాల కు తీరనిలోటని వారి కుటుంబ సభ్యులకు సిపిఐ మండల సమితి పక్షాన, ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వ నాగుల్ మీరా, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి యాస రోశయ్య, వ చాంద్ పాషా, కొండ హనుమంతరావు ఊడల సుధా కొట్టె నరసింహారావు నివాళులర్పించారు

## తండా రోడ్డుపై అధికారుల నిర్లక్ష్యం



రుద్రంపూర్, డిసెంబర్ 14 - (ప్రభాతవార్త):

సంవత్సర కాలంగా రోడ్డు విరువైపులా భారీగా పెరిగిన మొక్కలు చెత్తను తొలగించని అధికారులు... నిత్యం వందలాదిమంది విద్యానగర్ శివాలయం నుండి చుంచుపల్లి తండా ఐటీఐ కాలేజ్ మీదుగా ఉన్న ఈ రోడ్డున ప్రయాణిస్తున్న పాదాచారులు రాత్రి స మయాల్లో విశ్వసర్పాలు సంచరిస్తూ ఉన్న కనీసం చెత్తను తొలగించకుండా వీధిలైట్లు పెట్టకుండా గ్రామపంచాయతీ అధికారులు పలుమాలు గ్రామసలి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు కాబోతున్నారు వెంటనే చెత్తను తొలగించడానికి వీధిలైట్లు పెట్టడానికి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

# మెను, చార్జీలు పథకం ప్రారంభించిన మంత్రి తుమ్మల

*దమ్మపేట, ఏజెన్సీ ,డిసెంబర్ 14 ప్రభాతవార్త :*

దమ్మపేట మండలం గండగులపల్లి ఏకలవ్య పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ ఇన్స్టిట్యూషన్లో గిరిజన విద్యార్థి విద్యార్థులకు నూతనంగా పెంచిన మెనూ చార్జీల పథకాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు అధికారులకు ఏకలవ్య పాఠశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డైట్, మెనూ కాస్మోటిక్ ఛార్జీలు పెంచిందని, గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్లో గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ప్రస్తుతం ప్రవేశపెట్టిన నూతన మెనూ డైట్ చార్జీలు తప్పనిసరిగా అమలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. గతంలో ఏడవ తరగతి విద్యార్థులకు రూ : 950 ఉండగా ప్రస్తుతం రూ :130, ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు గతంలో రూ :1100 ఉండగా ప్రస్తుతం రూ :1540,ఇంటర్ నుంచి పీజీ చదివి విద్యార్థులకు గతంలో రూ :1500 ప్రస్తుతంరూ :2100లు, కాస్మోటిక్ చార్జీలు విద్యార్థినిలకు గతంలో రూ :75 ఉండగా ప్రస్తుతం రూ :275 విద్యార్థులకు గతంలో ఏడో తరగతి వరకు 7తరగతి వరకు రూ:62 ఉండగా ప్రస్తుతం రూ: 150 , ఎనిమిదో తరగతి నుంచి ఆపై తరగతుల విద్యార్థులకు గతంలో 60 రూపాయలు ఉండగా ప్రస్తుతం 200 రాష్ట్ర ప్రభుత్వం చార్జీలు పెంచిందని, నూతనంగా



ప్రవేశపెట్టిన మెను ప్రకారము విద్యార్థిని, విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. తదుపరి పాఠశాల విద్యార్థులతో కలిసి మంత్రి తుమ్మల అల్పాహారం చేశారు.కార్యక్రమంలో ఈ ఎం ఆర్ ఎస్ ఓ ఎస్ డి మరియు అబ్జర్వర్ కృష్ణారావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్ ఐటిడిఏ పిఓ బి రాహుల్ ఆర్ సి ఓ నాగార్జున్ రావు కళాశాల ఫ్యాకల్టీలు విద్యార్థులు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్ర ప్రసాద్, మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్, సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, చిన్న శెట్టి యుగంధర్ ,పగడాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కొండరెడ్లకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలి

*దమ్మపేట రూరల్ ,డిశంబర్ 14ప్రభాతవార్త*

బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్న పూసుకుంట గ్రామంలోని కొండ రెడ్ల గిరిజనులకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ చేనేత మార్కెటింగ్ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం పూసుకుంట గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. గండి ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం సమీపంలో అటవీ ప్రాంతంలో ఆదివాసీలు నివసిస్తున్న పూసుకుంట ఆదివాసీ గ్రామాన్ని ప్రత్యేక ప్రణాళికలతో అన్ని రంగాలలో అభివృద్ధి చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు



అందించి వ్యవసాయానికి నీటి వసతి కోసం ఉచితంగా బోర్లు మోటార్లు సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ సౌకర్యం అందిస్తామన్నారు. 30 కోట్ల రూపాయలతో బీటీ రహదారి సౌకర్యం కల్పిస్తామన్నారు. బోర్లు వేసుకున్న రైతులకు వెంటనే కరెంట్ సరఫరా అందించే విధంగా చూడాలని, వచ్చే సంవత్సరం జనవరి 31వ తేదీకి తప్పనిసరిగా ఈ గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ గ్రామంలోని ప్రజలు జీవనోపాధి పెంపొందించుకోవడానికి కోరిన పనులను వెంటనే చేసెయ్యాలని, ఎ అధికారులు మాట వినకపోతే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని గ్రామస్తులకు తెలిపారు. అటవీ ఉత్పత్తులు సేకరించే గిరిజనులనుండి మధ్య దళారుల పాలు కాకుండా జిసిసి డిఆర్డిపో వాళ్ళు కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా వెసులుబాటు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ాసనసభ్యులు జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ బి పాటిల్, ప్రాజెక్టు అధికారి బి రాహుల్, డి ఆర్ డి ఓ విద్యా చందన, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిఎఫ్ఓ కృష్ణ గౌడ్, ఆర్డీవో మధు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యయసాయ రంగంలో మరిన్ని పరిశోధనలు జరగాలి

## వ్యవసాయ కళాశాల వజ్రోత్సవ వేడుకల్లో మంత్రి తుమ్మల







*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:*

రైతులకు వ్యవసాయ పరంగా అన్ని విధాలా మేలు జరిగేలా వ్యవసాయ విద్యలో మరిన్ని పరిశోధనలు జరగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల వజ్రోత్సవ వేడుకలకు తుమ్మల ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల కేవలం విద్యార్థులకు బోధన అందించడమే కాకుండా రైతులకు ఉపయోగపడేలా విన్నూత్న రీతలో సాగు చేయుపంటలు, రైతులకు ఆదాయం వచ్చే పంటల సాగు చేపట్టాలన్నారు. అశ్వారావుపేటలో ఆనాటి ముఖ్యమంత్రి స్వర్గీయ నంద మూరి తారక రామారావు ఆలోచనలతో ఇక్కడ రైతాంగాన్ని వ్యవసాయ పరంగా మరింతగా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు అంకురార్పణ జరిగిందన్నారు. కళాశాల 35ఏళ్ళ ప్రస్థానంలో 2500ల మంది వ్యవసాయ విద్యార్థులు తయారయ్యారని గుర్తు చేశారు. ఇక్క నుండి బయటకు వెళ్తున్న విద్యార్థులు వ్యవసాయ పరమైన రంగాల్లో రైతులకు అవగాహన కల్పిస్తూ వారికి అండగా నిలవాలని సూచించారు. కళాశాల పూర్తిస్థాయి అభివృద్ధికి అధకారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఎ పిఓ రాహుల్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, కళాశాల డీన్ హేమంత్, డిఎస్పీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మెనూ చార్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె





*అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:*

స్థానిక ముస్లింమైనార్టీ గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రభుత్వం వసతి గృహాలకు పెంచిన నూతన మోనూ చార్జీలను ప్రారంభించారు. ్టముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని వసతి గృహాల్లో మెస్ చార్జీలను 40శాతం పెంచి కొత్త మెనూను ప్రకటించిందన్నారు. నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి అన్ని విధాలా కృషిచేస్తూ సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ అమలు చేస్తుందన్నారు. అతి త్వరలో విద్యార్థులకు పక్కాభవనం ఏర్పాటుకు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి ప్రసాద్, శ్రీరామమూర్తి, ప్రిన్సిపాల్ సంగీత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ సర్వీస్‌ను ప్రారంభం

*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:*

వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవల ప్రభుత్వం నూతనంగా మంజూరి చేసిన 108 అంబులెన్స్ సర్వీస్‌ను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ౕనివారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సకాలంలో అందించేందుకు, ఉపయోగ పడే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన డి ఎం అండ్ హెచ్ ఓ



*దమ్మపేట ఏజెన్సీ డిసెంబర్ 14 ప్రభాతవార్త :*

దమ్మపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అర్బన్ కాలనీ లోని దమ్మపేట వన్ అంగన్వాడీ కేంద్రాన్ని కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డియం అండ్ హెచ్ ఓ) డాక్టరు భాస్కర్ నాయక్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి బాలాజీ నాయక్ లు శనివారం సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలో ప్రతి నెల రెండవ శనివారంలో ఆరోగ్యశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు మహిళలకు చేస్తున్న ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు వారికి పరీక్షలు నిర్వహించి కావలసిన మందులను ఇస్తుంటారు. దీనిలో భాగంగా ఈ కార్యక్రమానికి జిల్లా డిఎంఅండ్హెచ్వో డాక్టరు భాస్కర్ నాయక్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి బాలాజీ నాయక్ లో హాజరై పరిశీలించి తల్లులు పిల్లలు తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తల గురించి వారు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్ చక్రపు సుమతి, ఏఎన్ఎం జోగమ్మ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

## నాచారంలో ముండూడు వర్ధంతి సభ

*దమ్మపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని నాచారం గ్రామంలో అమరజీవి కామ్రేడ్ ముండూరు మాధవరావు 53వ వర్ధంతి సభ కొండారు యల్లమంద అధ్యక్షతన జరిగింది. మాధవరావు స్మారకస్థూపం వద్ద పార్టీ జెండాను సీనియర్ నాయకులు యంగ్రాతి అప్పారావు ఎగురవేయగా చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముండూరు మాధవరావు ఆనాటి భూస్వాములు, జమీందారల ఆగడాలకు వ్యతిరేకంగా పేద ప్రజల తరపున ఎర్రజెండా భుజాన ఎత్తుకొని పోరాడాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జున్, దొడ్డా లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, మోరంపూడి రాము, పిల్లి నాయుడు, కోమటి వెంకటేశ్వరావు, సత్యనారాయణ, డాక్టర్ రాజేంద్ర, ముండూరి మాధవరావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవినీతిని అరికట్టాలి



*దమ్మపేట, డిసెంబర్ 14 ప్రభాతవార్త:*

దమ్మపేట మండలంలోని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు, అవినీతిని అరికట్టాలని రైతుసంఘ జిల్లా కమిటి సభ్యులు దొడ్డ లక్ష్మినారాయణ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో 80కేజీల ధాన్యంకు 5 కేజీల తరుగు తీస్తున్నారని, ఆంధ్రా నుండి కొంతమంది ఇక్కడకు తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.500ల బోనస్‌ను దళారులు తింటున్నారన ఇలా పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందని దీనిపై కలెక్టర్ సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి

### ఆర్‌జెజి కృష్ణ, కొత్తా సీతారాములు డిమాండ్



వైరా, డిసెంబర్14,(ప్రభాతవార్త):
వైరాలోని స్థానిక కామిశెట్టి కళ్యాణ మండపం నందు వైరా నియోజకవర్గస్థాయి మున్నూరుకాపుకుల సంఘం సమావేశం రేచర్ల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా



ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్‌జెసి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొతనత సీతారాములు హాజరయ్యారు. మున్నూరు కాపులు వైరా నియోజకవర్గంలో రాజకీయ, సామాజిక ఆర్థిక విషయాల్లో పటిష్టమైన స్థితిలో ఎదగాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ మంది నాయకులు పోటీ చేయాలని, తద్వారా ఖమ్మం జిల్లాలో బలమైన శక్తిగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవిషయత్తులో నియమించే కార్పొరేషన్ చైర్మన్‌లలో మున్నూరు కాపు సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి చైర్మన్‌ను నియమించాలని అదేవిధంగా ఖమ్మం జిల్లాలోని మున్నూరు కాపు సంఘం నాయకులకు భవిష్యత్తులో నియమించే పదవుల్లో అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం పాత కమిటీ రద్దయిందని, భవిష్యత్తులో కొత్త ఖమ్మం జిల్లా కమిటీని నియమించుకోవడం కోసం నియోజకవర్గస్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామస్థాయి నుంచి కమిటీలు పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కట్ల సంతోష్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య, మద్దూరి సైదారావు, మాజేటి రవి, పగడాల నరేందర్, రోకటి సురేష్, బాపట్ల మురళి, ప్రసాద్, కామిశెట్టి రవి, రేచర్ల రాముడు, పులి కృష్ణార్జునరావు, దాసరి శ్రీనివాస్, అక్కిశెట్టి రవితేజ, ఆది శ్రీకాంత్, ముదిగొండ మహేష్, రేచర్ల పుల్లయ్య, ముదిగొండ పుల్లయ్య, రేచర్ల సత్యం, పాశం రవికృష్ణ, పోశం శ్యామ్, కంభంపాటి సత్యనారాయణ, ముదిగొండ సత్యనారాయణ, కట్ల కోటయ్య, గుత్తా నాగేశ్వరరావు, గుత్తా నాగరాజు, మూల దుర్గాప్రసాద్, తాండ్ర వాసు, నిమ్మల రాము, పెట్రోల్ సైదులు, రాయి హుస్సేన్, కట్ల సాయి, రేచర్ల వెంకటేష్, రేచర్ల సైదులు, ఆకుల మురళి, పోశం శ్యామ్, కొరె రాజేష్, మేడా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభివృద్ధి కోం కృషి చేస్తా: రవి



వైరా, డిసెంబర్14,(ప్రభాతవార్త):
మండల కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడిగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడినద, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీలు రఘురామిరెడినద, రేణుకాచౌదరి, ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని మండల సేవాదళ్ అధ్యక్షుడు గొండెల రవి అన్నారు. ఈ పదవి వచ్చేందుకు సహకరించిన వైరా ఆర్యవైశ్య కల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సూచనలు సలహాలు మేరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగి, మిట్టపల్లి రాఘవరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, గ్రంధి ప్రవీణ్, అనుమోలు భాస్కరరావు, తాటికొండ రాము, మైలవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పశుగణన వివరాల నమోదు



వైరా, డిసెంబర్14,(ప్రభాతవార్త):
వైరా మండలం స్టేజీపినపాక గ్రామంలో జిల్లా పశువర్ధకశాఖ ఆధ్వర్యంలో అకిలభారత పశువుల వివరాల నమోదు కార్యక్రమంలో చేపట్టారు. పశుగణన నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ పశు సంవర్ధకశాఖ సంచాలకులు డాక్టర్ గోపి, జిల్లా పశు వైద్యాధికారి కెవి.నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో పశుగణన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువుల సంతతిని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో ఎన్యుమరేటర్లు ద్వారా పశువుల సంతతిని నమోదు చేసి ఆన్‌లైన్ చేయయాలని కోరారు. పశువుల సంతతి రైతులకు సామాన్య ప్రజలలకు ఎంతో లాభదాయకమని అన్నారు. ప్రతి ఇంట్లో పశువులను పెంచాలని పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి కెవి.నారాయణ, జిల్లా పశుగణాభివృద్ధి అధికారి కె.కిషోర్, డాక్టర్ ఎం.రాకేష్‌కుమార్, జిల్లా నోడల్ అధికారి జి.సుబ్బారావు, సిబ్బంది సురేష్, రవీందర్, రాము, ప్రకాష్, సంధ్యారాణి, రాకేష్, గోపాలమిత్రలు కృష్ణయ్య, ప్రభాకర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ




వైరా, డిసెంబర్14,(ప్రభాతవార్త):
వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైరా లయన్స్‌క్లబ్ సీనియర్ సభ్యులు రాయపూడి వెంకటేష్ పుట్టినరోజును పురస్కరించుకొని వారి సహకారంతో 11 మంది వృద్ధులకు వైరా సాయిబాబా మందిరం నందు దుప్పట్లను అందించారు. ఈస ందర్భంగా జిఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ చలికాలంలో వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంచినీరు ఎక్కువ తీసుకోవాలని ఆకుకూరలను విధిగా తీసుకోవాలని ఉడికించిన వేడి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వరనయంలో పుట్టినరోజు జరుపుకుంటున్న రాయపూడి వెంకటేష్, రజిని దంపతులను క్లబ్ సభ్యులందరూ కేక్ కటింగ్ చేసి ఘనంగా సన్మానించి సభ్యులందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, సభ్యులు కొల్లా రాంబాబు, రాయపూడి నారాయణరావు, చింతోజు నాగేశ్వరరావు, సీత, కట్ల సురేష్, రంగా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి కృష్ణారావు కవితకు జాతీయ స్థాయిలో బహుమతి

కామేపల్లి, డిసెంబర్ 14 (ప్రభాతవార్త):
కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గత రెండున్నర సంవత్సరాలుగా 104 ఫార్మాసిస్టగా విధులు నిర్వర్తిస్తున్న కొత్తపల్లికృష్ణారావు రాసిన కవిత జాతీయ స్థాయిలో బహుమతికి ఎంపిక అయింది.తెలుగు,వెలుగు జాతీయ సాహిత్య వేదిక ఎస్‌వి ఫౌండేషన్ 3వ,వార్షికోత్సవం ఆదిలాబాద్‌లో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలోని కళ్యాణ మండపంలో జరుగనున్నవి.ఈ సందర్భంగా నిర్వహించిన "నాగరికతా.. నీ ప్రయాణం ఎటువైపు" అన్న అంశం పై జాతీయ స్థాయిలో కవితా పోటీలు నిర్వహించగా సుమారు 200మంది పాల్గొనగా ఖమ్మం జిల్లా నుండి కొత్తపల్లి కృష్ణారావు వ్రాసిన " గమ్యం లేని నావ" అన్న కవితకు జాతీయ స్థాయిలో బహుమతి దక్కింది.దీంతో పీహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ నెల్లూరి చందన, సీహెచ్‌వో సుధారాణి, హెచ్ఈవో వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ రాధాకృష్ణ, స్టాఫ్ నర్స్ పుష్పలత, ఎల్‌టి కల్లూరి ఉమామహేశ్వరరావు, ఫార్మాసిస్ట్ సిరాజ్, ధనంజ తదితరులు శనివారం అభినందించారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## కారేపల్లి పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్చాలి



కారేపల్లి : డిసెంబర్ 14 (ప్రభాతవార్త)
కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)గా మార్చాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కు వినతిపత్రం అందజేశారు. 108 ప్రారంభానికి కారేపల్లి పీహెచ్‌సీకి వచ్చిన ఎమ్మెల్యేకు సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. 108 వాహనం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక పోరాటాల ఫలితంగా ఎమ్మెల్యే చొరవతో సాధించుకోవటం జరిగిందన్నారు. 70 వేల జనాభా ఉన్న కారేపల్లి మండలంలో 50 పడకల ఆసుపత్రి అవసరం ఎంతైనా ఉందని భూక్యా వీరభద్రం వైరా ఎమ్మెల్యేకు వివరించారు. కారేపల్లి పీహెచ్‌సీని సీహెచ్‌సీగా మార్చుచేసి 24 గంటల వైద్యం అందించాలని కోరారు. మాణిక్యారం, భీమలపాడు ప్రాంతాలలో పీహెచ్‌సీలు ఏర్పాటు, పల్లెదవాఖానాలలో శాశ్వత వైద్యులు నియామకం, అన్ని మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కారేపల్లికి 50 పడకల ఆసుపత్రికి అవసరమని దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకవస్తానన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు కొండెబోయిన ఉమావతి, రేగళ్ల మంగయ్య, అజ్మీర శోభన్ ఎం.స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో మెనూ ప్రారంభించిన ఏటీడీవో ఎస్ రాధ మ్మ

కారేపల్లి: డిసెంబర్ 14 (ప్రభాతవార్త)
రాష్ట్రప్రభుత్వం పెంచిన డైట్ మెనూ శనివారం అమలులోకి వచ్చిన క్రమంలో శనివారం చెన్నం గల గడ్డ ఆశ్రమ పాఠశాలలో ఏటీడీవో రాధమ్మ ప్రారంభించారు. ఈసందర్భంగా ఏ టి డి ఓ మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యార్థుల ప్రగతిని వారి తల్లిదండ్రులు తెలుసుకోవాలన్నారు. వసతి గృహంలో వసతులు, మెనూ అమలు వంటి వాటిని తల్లిదండ్రులు గమనించటం ద్వారా పిల్లలకు నాణ్యమైన ఆహారం, విద్య అందుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు నామానాయక మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని మెనూ అందుతున్నందున అందరూ ఆరోగ్యంగా ఉండాలని బాగా కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకొని ఎంచుకున్న లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు . అనంతరం మెనూ అమలు, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిహెచ్ భాగ్యమ్మ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబైన కొత్త లింగాల అద్భుత బాల యేసు దేవాలయం

కామేపల్లి, డిసెంబర్ 14 (ప్రభాతవార్త):
ఇల్లందు, ఖమ్మం ప్రధాన రహదారిలోని కామేపల్లి మండలం కొత్త లింగాల అద్భుత బాలయేసు దేవాలయం ముస్తాబైంది.సోమవారం దేవాలయం 14వ,వార్షికోత్సవ వేడుకలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న నేపథ్యంలో ఆలయాన్ని అన్ని రంగుల్లో ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు.మహోత్సవ వేడుకల్లో విచారణ గురువులు పాల్గొని వేడుకల విశిష్టతను వివరించి క్రీస్తు సందేశాన్ని ఇచ్చి చైతన్య పరుస్తారని కొత్త లింగాల విచారణ గురువులు రెవ.ఫా. పి.ఎస్.మారియో శనివారం తెలిపారు.క్రైస్తవ సోదరులు, సంఘ పెద్దలు, సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహోత్స వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# భూ నిర్వాసితులకు ఎకరానికి రూ 30 లు లక్షల ఇవ్వండి

## సింగరేణి యాజమాన్యాన్ని కోరిన కిష్టారం రైతులు

సత్తుపల్లి డిసెంబర్ 14 (ప్రభాతవా ర్త

సత్తుపల్లి మండలం కిష్టారం ఓపెన్ కాస్టగనిలో భూములు కోల్పోతున్న కిష్టారం గ్రామానికి చెందిన సన్న చిన్నకారు రైతులకు ఎకరానికి రూ 30 లక్షల రూపాయలు చొప్పున ఇవ్వాలని సింగరేణి, రెవెన్యూ అధికారులను నిర్వాసిత రైతులు కోరుతున్నారు. కిష్టారం లోనే తిమ్మన కుంట చెరువు ఎనుక ఉన్న ఎ36.12 ఎకరాల భూమి సింగరేణికి అవసరం ఉన్న దృష్ట్యా మాకు నష్టపరిహారంగా ఎకరానికి రూ 30 లక్షల రూపాయలు ఇస్తేనే భూములు ఇస్తామని, ఇంటికొక ఉద్యోగం, ఇట్టి భూమి తీసుకోగా మిగిలిన కొద్దిపాటి ఎకరం, అరా ఎకరం ఉన్న ఇది మాకు ఉపయోగం లేకుండా ఉంటుంది కాబట్టి దీన్ని కూడా సింగరేణి వారు తీసుకోవాలని నిర్వాసిత రైతులు పేర్కొంటున్నారు. సన్న చిన్న,కారు,రైతులు అయిన తాము పూర్వం నుండి ఈ భూములు



నమ్ముకొని సంవత్స రానికి రెండు పంటలు పండించుకొని బతుకుతున్నామని ఇలాంటిమాకు ఉపాధి నిచ్చే భూములను మీకు అతి తక్కువ రేటుకు ఇచ్చి మేము ఇబ్బంది పడలేమని మా బాధల అర్థం చేసుకొని మాకు ఎకరానికి రూ 30 లక్షలు భూ నిర్వాసితులకు ఇంటికొక ఉద్యోగం , పై భూములు తీసుకోంగా మిగిలిన కొద్దిపాటి భూమి కూడా సింగరేణి వారే తీసుకునేతట్టు నిర్ణయం తీసుకోవాలని భూ నిర్వాసిత రైతులు కోరుతున్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు సింగరేణి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలని భూ నిర్వాసిత రైతులు కోరుతున్నారు. కిష్టారం ఓపెన్ కాస్ట్ కు సన్నాసిన్న కారు రైతు లు దాదాపు 40 మంది కి చెందిన 32 ఎకరాల 26 లు భూమిని సింగరేణి యాజమాన్యం తీసు కోవటానికి సిద్ధంగా ఉంది. ఈ మేరకు రైతులతో శుక్రవారం కల్లూరు ఆర్డిఒ రాజేందర్ గౌడ్ జె.వి.ఆర్ కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్విఆర్ బ్రహ్మాదు ఎంవి నరసింహారావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సమక్షంలో రైతుల తరఫున గ్రామ ప్రముఖులు ఉడతనేని అప్పారావు నరుకుల్ల అప్పారావు కలిసి చర్చించడం జరిగింది. మాకు ఎకరానికి 30 లక్షలు ఇస్తేనే తప్ప భూములు ఇచ్చేది లేదని భూ నిర్వాసితుల తరఫున గ్రామప్రముఖులు తెల్చి చెప్పారు. రైతులు అడిగిన న్యాయమైన కోరికలను ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజు మల్ ఖాన్ దృష్టికి తీసుకెళ్తామని వారు హామీ ఇచ్చారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## విద్యకు "పెద్దపీట వేసిన ప్రభుత్వం

### నూతన" మెనూ" ప్రారంభించిన డాక్టర్ మట్ట



సత్తుపల్లి డిసెంబర్ 14 ప్రభాత వార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని దీనిలో భాగంగా గతంలో ఏనాడు వసతి గృహాల్లో చేరి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మెనూ చార్జీలు పెంచిన దాఖలాలు లేవని ఈ ఏడాది భారీ ఎత్తున వసతి గృహ విద్యార్థులకు మెనూ చార్జీలు పెంచడం జరిగిందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ కుమార్ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణిలు పై విధంగా అన్నారు. రాష్ట్రంలోనిబీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ గురుకులాల్లో లోని విద్యార్థిని విద్యార్థులకు మెనూ చార్జీలు ఎప్పుడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెంచడంతో సత్తుపల్లి లోని జె వి ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలోని ఎస్టీ హాస్టల్లో గాంధీ నగరం ఎస్టీ హాస్టల్లో వార్డెన్ లు మాధవి,రాములు, సమక్షంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ కుమార్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి కౌన్సిలర్స్ మందపాటి పద్మావతి జ్యోతి కంటే నాగలక్ష్మి దూదిపాల రాంబాబు ఐ సి డి ఎస్ పి ఓ ఎన్ కనకదుర్గ ఎంపీఓ కృష్ణ లా ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు తో కలిసి శనివారం అయ్యా హాస్టల్లో పండగ వాతావరణం లాగా చేసుకుని అందరూ కలిసి సామూహికభోజనం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి ఈ సౌకర్యాలను ఉపయోగించుకొని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత సదువులు చదివి మంచి పేరు తెచ్చుకొని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని ఆయన కోరారు. అదే విధంగా ప్రభుత్వ హాస్టల్లోనే వార్డెన్ లో విద్యార్థులకు ప్రతిరోజూ రుచికరమైనటువంటి నాణ్యమైనఆహార పదార్థాలు అందించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. తాను మరియు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు నియోజకవర్గంలోని వసతి గృహాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ సక్రమంగా అమలు చేస్తున్నారా లేదా అని తాము ఆకస్మికంగా సందర్శిస్తామని వార్డెన్లకు డాక్టర్ మట్ట దయానంద్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు కాంగ్రెస్ నాయకులు పింగళి సామేలు కమల్ పాషా తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## విద్యా వైద్యంపై ప్రభుత్వం దృష్టి :మంత్రి తుమ్మల



సత్తుపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్య వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర వ్యవసాయ సహకార జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. సత్తుపల్లి జిల్లా పరిషత్ బాలికలహై స్కూల్ లో జరుగుతున్న ఖమ్మం జిల్లా యుటిఎఫ్ ఆరువ మహాసభల్లో శనివారం ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల పై విధంగా అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏడాదిలోని డీఎస్సీ ద్వారా 11 వేలమంది కి ఉపాధ్యాయ పోస్టు ఇచ్చామని 30 వేల మందికి ప్రమోషన్లు ఇచ్చి బదిలీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనందున మార్చి వరకు తొందరపడవద్దు అని తర్వాత అన్ని పరిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పాఠశాల లాఅభివృద్ధికి ఉపాధ్యాయులు అందరూ అంకితభావంతో పనిచేయాలని అందులో యూటీఎఫ్ సంఘ బాధ్యులు, సభ్యులు, ఉపాధ్యాయులు ముందు భాగంలో ఉంటారని ఈ సందర్భంగా తుమ్మల గుర్తు చేశారు. గ్రామాల్లో ప్రజలతో ఉపాధ్యాయులు మమేకమై నాణ్యమైన విద్యను అందించి దోహదపడాలని మంత్రి తుమ్మల ఉపాధ్యాయులను కోరారు. సమావేశంలో పలు ప్రాంతాల నుంచి హాజరైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాతలు



సత్తుపల్లిడిసెంబర్ 14 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి కాలనీ ఏడో వీధిలో నిర్మాణం జరుగుతున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి . గౌరి గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి మందపాటి ముత్తారెడ్డి సతీమణి రోజా రమణి కుమారుడు కోడలు శ్రీనివాస్ రెడ్డి సతీమణి



నిరోషాలు ఆలయ నిర్మాణానికి రూ 5,016 రూపాయలు ఆలయ కమిటీకి అందించారు. సత్తుపల్లి కి చెందిన దోసపాటి చిన్న వీరరాఘవ సతీమణి విజయలక్ష్మిలు రూ 15,116 లు విరాళం కాలసాని చెన్నారావు శ్రీమతి లీలావతి రూ 5,116 లు రూపాయలు చొప్పున శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చి పై విరాళాలు అందించడం జరిగింది. దేవాలయ నిర్మాణ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ ప్రధాన కార్యదర్శి ఉబ్బల వెంకటేశ్వరరావు దేవాలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ దాతలకు కృతజ్ఞతలు తెలిపి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించటం జరిగింది.

## మొదటి దఫాగా రైతులకు రూ. 3.25 కోట్ల ఋణమాఫీ

### - 170 మంది రైతులకు కొత్త ఋణాలు
### - రబీ సీజన్‌లో రైతులకు ఎరువుల పంపిణీకి సిద్ధం
### - గంగదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు

తల్లాడ, డిసెంబర్ 14, ప్రభాతవార్త



గంగదేవిపాడు సొసైటీ చరిత్రలో ఈ ఏడాది 526 మంది రైతులకు సభ్యత్వం ఇచ్చి 170 మందికి కొత్త ఋణాలు మంజూరు చేశానని గంగదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు వెల్లడించారు. శనివారం ఆయన మాట్లాడుతూ గంగదేవిపాడు సొసైటీలో 1780 మంది సభ్యత్వంతో పాటు ఋణం పొందగా కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి దఫాగా 3కోట్ల 25 లక్షల రూపాయలు ఋణమాఫీ లభించిందని మిగిలిన వారికి కూడా ప్రభుత్వం మంజూరు చేయగానే రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఖరీఫ్‌లో సొసైటీ పరిధిలో గంగదేవిపాడు, రంగం బంజర్, మల్లారం తండా, వెంగన్నపేట, రేజర్ల, తెలగారం, మిట్టపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 2.20 లక్షల బస్తాల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, రైతులకు అందుబాటులోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ ఏడాది ఐదు గ్రామాల్లో అదనంగా పెంచడం జరిగిందని తెలిపారు. సభ్యత్వం ఇచ్చిన రైతులకు సాంకేతిక కారణాలతో కొన్ని ఋణాలు ఆగాయని వారు సాంకేతిక కారణాలను అధిగమించి పాస్‌పుస్తకాలు తీసుకువస్తే వారికి కూడా ఋణాలు పంపిణీ చేయడం కోసం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 14 వేల యూరియా సంచులు 2828 నత్రజని ఎరువులు కూడా రైతులకు పంపిణీ చేయడం కోసం సిద్ధంగా ఉన్నాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసమే సొసైటీ పనిచేస్తుందని, ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు మూడు నాలుగు రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని, రైతుల కోసం తమ పాలకవర్గం నిరంతరం శ్రమిస్తుందని చైర్మన్ తూము వీరభద్రరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సరికొండ రాజేష్, కాంగ్రెస్ నాయకులు గణేశుల రవి పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో మెనూ ప్రారంభించిన డిపిఓ

సత్తుపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం వసతిగృహాల్లో చేరి విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నూతనంగా ఏర్పాటు చేసిన మెనూ [illegible] అధికారులుశనివారం ప్రారంభించడం జరిగింది. మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీలో నూతన మెనూ ప్రోగ్రాంను మండల ప్రత్యేక అధికారి ( జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ ) సునీల్ రెడ్డి సమక్షంలో ఖమ్మం డిపిఓ ఆశాలత లు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య కౌన్సిలర్ దూదిపాల రాంబాబు కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు ఏపీఎం సుబ్బారావు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు. నూతన మెనూ తో విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి భోజనం చేయడం జరిగింది.






# పాలేరు లో సిపిఎం కు పూర్వవైభం తీసుకువస్తాం..

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తాం..

*.కూసుమంచి, డిసెంబర్ 14(ప్రభాతవార్త ) :*

పాలేరు నియోజకవర్గంలో గతంలో బలమైన పార్టీగా ఉందని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ.. సిపిఎం తరఫున ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉందని ,ఆ పూర్వ వైభవాన్ని రానున్న రోజులో పాలేరు నియోజకవర్గంలో సిపిఎం పార్టీకి మళ్ళీ పూర్వవైభం తీసుకు రావడానికి కృషి చేస్తానని సిపిఎం పాలేరు డివిజన్ ఇన్చార్జి బండి రమేష్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గంలో సుమారు 270 గ్రామాలు ఉన్నాయని అన్ని గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని. రానున్న రోజుల్లో ప్రజాసమస్యలను,ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని



తెలిపారు. అలాగే నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ ప్రాంతాలలో సమస్యలపై పోరాటాలు నిర్వహించి, ఆయా గ్రామాలలో పార్టీ నిర్మాణానికి ప్రయత్నం చేస్తామని, అలాగే గతంలో దళితవాడల అభివృద్ధికై తమ్మినేని వీరభద్రం కెవిపిఎస్ ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర నిర్వహించారని తెలిపారు. దళిత, గిరిజన వాడల్లో సిపిఎం పార్టీ నిర్మాణానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.పాలేరు, వైరా, సత్తుపల్లి, మధిర, ఖమ్మం డివిజన్ లో కమిటీలను ఏర్పాటు చేస్తామని, పార్టీ మహాసభల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసి పార్టీ అభివృద్ధికి నిరంతరం చేస్తానని కృషి చేస్తామని తెలిపారు. ఓట్లు, సీట్లు ముఖ్యం కాదని, ప్రజా సమస్యలే ఏజెండాగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, అలాగే నిరంతరం ప్రజాక్షేత్రంలో పనిచేస్తామని తెలిపారు. పార్టీ అభివృద్ధికి ప్రజా పోరాటాల్లో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, వివిధ ప్రజా సంఘాలను కలుపుకొని ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్మించి, ప్రజలను చైతన్య పరచటమే కమ్యూనిస్టు పార్టీ యొక్క ముఖ్య లక్షమని, ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ప్రజా ఉద్యమ నిర్మించి పనిచేస్తామని తెలియజేశారు. సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్(రాజు) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్, గుడవర్తి నాగేశ్వరరావు,ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను,పాలేరు డివిజన్ నాయకులు మల్లెల సన్మానరావు యడవెల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు మూడు గన్య నాయక్, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిజేపిని గెలిపించాలి

*నేలకొండపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:*

రాభోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజేపి పార్టీ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించాలని నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయనున్న ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారుల విషయంలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేసారు. శనివారం బోదులబండ గ్రామం నందు బిజేపి పార్టీ గ్రామ స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బిజేపి గ్రామ బూత్ కమిటి అధ్యక్షులుగా గండారపు వెంకటేశ్వర్లు, గరిడేపల్లి వినోద్, కాసాని ఉదయ్‌లు ఏకగ్రీవంగా



ఎన్నికైనారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, నేలకొండపల్లి గ్రామం నందు బిజేపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బూత్‌లు, శక్తి కేంద్రాల వారిగా ఎన్నికలు నిర్వహించారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ గ్రామంలో బిజేపి పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో బిజేపి జిల్లా నాయకులు భవనాసి దుర్గారావు, మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజేపి నాయకులు మన్నె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలి

*నేలకొండపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:*

గురుకుల పాఠశాల విద్యార్థినులకు నాణ్యమైన భోజనంను అందించాలని తహసీల్దార్ బి.మాణిక్యరావు వెల్లడించారు. విద్యార్థినుల ఆరోగ్యం పట్ల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు చేపట్టాలని,ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థినులకు అందిస్తున్న సౌకర్యా లను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. శనివారం అనంతనగర్ గ్రామం వద్ద గల రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల, కళాశాల హస్టళ్ళలను ఆయన



సందర్శించారు. హస్టల్ విద్యార్థినుల కోసం ఏర్పా టు చేసిన ఆహార వస్తువుల స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. ఆహారవస్తువుల నిల్వలు, నాణ్యత ‍లను ఆయన ప్రత్యక్షంగా చూసారు. హస్టల్‌లో ఎంత మంది విద్యార్థినులు ఉంటున్నారు, వారికి ప్రతి రోజు ఆహారంగా ఇచ్చే మెనూ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల తో కల్సి ఆయన భోజనం చేసారు. అంతకు ముందు విద్యార్థినుల పేరెంట్ కమిటి సమావేశంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల ఆరైలు రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ పద్మావతి, పాఠశాల, కళాశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పాఠశాల సిబ్బంది పాకనాటి కన్నారెడి, పేరెంట్స్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట



*కూసుమంచి, డిసెంబర్ 14(ప్రభాతవార్త ) :*

పెరిక సింగారంలో బొడ్రాయి ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు.అదేవిధంగా గ్రామంలో నిర్వహించిన హోమ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ దేవాలయాల ప్రతిష్ట కార్యక్రమం బంగారు మైసమ్మ



ఆలయాల దగ్గర పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి శ్రీ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాజీ ఎంపీపీ జూకూరు గోపాలరావు కంచర్ల జీవన్ రెడ్డి చాట్ల పరుశురాం మాజీ ఎంపీటీసీ సభ్యులు మోదుగు వీరభద్రం మాజీ సర్పంచ్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు ఏఎంసీ డైరెక్టర్ తిప్పలు సరోజన కందులూరి లక్ష్మీనారాయణ ఉపేందర్ గ్రామ పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## వెళ్ళిపోయిన 104 ఎఫ్‌డిహెచ్‌ఎస్ సంచార వాహనాలు....

*కామేపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:*

అదొక సంచలనం... ఆ వైద్య ఆరోగ్య సంచార వాహనాలు ప్రతీ పల్లె... పల్లెకు అలుపెరగకుండా సేవలు అందించాయి.ఒక డ్రైవర్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, 2వ ఎఎన్ఎం, ఒక ఫార్మాసిస్ట్, ఒక ల్యాబ్ టెక్నీషియన్, సెక్యూరిటీ గార్డులు వృద్దులు, గర్భిణీ మహిళలు, చిన్నారులకు, బాలింతలకు, మధుమోహం, అధిక రక్తపోటు, మూర్ఛవ్యాధి గ్రస్తులకు, చర్మవ్యాధితో బాధపడుతున్న వారికి నెలకు సరిపడా మందులు అందజేసి వారి మోమున చిరునవ్వు చూస్తూ... ఎండనక.. వాననక... వాగులు దాటుకుంటూ..అడవుల్లో సైతం వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు 104 ఎప్టిహెచ్ఎస్ ఉద్యోగులు.ఇప్పుడు ఆ వాహనాలు.. నేను వెలుతున్నా అంటూ వారి గుండెల నిండా ఆవేదన నింపుతూ జిల్లా,రాష్ట్ర వ్యాప్తంగా సెలవు తీసుకుంది.ఆ సందడి ఆ సంతృప్తి తిరిగి రాదు.ఏ అధికారి కన్ను కుట్టిందో గానీ.... 104 ఎప్డిహెచ్ఎస్ సంచార వ్యవస్థ అనేక అరిష్టాలను ఎదుర్కొంది. పడుతూ.. లేస్తూనే ఉంది.గత ప్రభుత్వ పాలకులకు సరియైన సమాచారం ఇవ్వలేక, పూర్తి అవగాహన కల్పించలేక వ్యవస్థ లోపంతో ఎప్డిహెచ్ఎస్ పథకానికి చరమ గీతం పాడారు.మళ్ళీ ఒక మహా వ్యక్తి ఒక డా॥ వైఎస్ఆర్ లాంటి దార్శనికుడు ముందుకు వస్తే గానీ ఇలాంటి 104 ఎఫ్‌డిహెచ్‌ఎస్ పథకం రూపు దాల్చదు.ఎందరో నిరుద్యోగులకు టెక్నీషియన్స్‌కు ఒక ఆశాజ్యోతి 104 ఎప్డిహెచ్ఎస్ సంచార వైద్య వాహనం.ఎన్ని వెలెన్స్ సెంటర్స్, ఎఎంలు వచ్చినా మారుమూల గ్రామాలకు, తండాలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించిన ఘనత 104 ఎఫ్‌డీహెచ్‌ఎస్ ఉద్యోగులదే..! 20మార్కుల వేయిటేజీతో ఉద్యోగాలు సాధించినప్పుడు వారి హృదయంలో 104ఎఫ్‌డీహెచ్‌ఎస్ వాహనం నీలిరంగు ఆకాశం లా మెరుస్తూనే ఉంటుంది.ఆ ముద్ర ఉద్యోగుల మనో ఫలకంపై చెరిగిపోదు.ఆ సుదూర అంతరిక్షంలో డా॥ ఎపి రంగారావు, డా॥ వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డిలు చిరునవ్వుతో మమ్మల్ని ఆశీర్వదిస్తూనే ఉంటారు.ఈ సూర్యచంద్రులు ఉన్నంత వరకూ ఇదే నూటికి నూరుపాళ్ళు సత్యం.మా కంటి కొలుకుల నుండి జాలు వారుతున్న మా కన్నీళ్ళు సాక్షిగా ఎవ్వరికి వారు విడిపోయినా అందరూ ఉద్యోగాలు దక్కించుకున్న 104 ఎప్డిహెచ్ఎస్ ఉద్యోగులు వాహనాలు ప్రారంభించిన రోజున కలుసుకుందాం..! 104ఎఫ్‌డిహెచ్‌ఎస్ సంచార వాహనమా...నువ్వు మమ్ములను విడిచి వెళ్ళినా నీ తీపి గురుతులతో బతికేస్తాం... మళ్లీ నీ రాకకై ఎదురుచూస్తూ... అంతవరకూ నీకు అనేక నమస్కారాలతో సెలవు మరి అని బాధాతప్త హృదయంతో ఆ ఉద్యోగులు శనివారం వాపోయారు.

# కాలుష్యంపై కన్నెర్ర చేయాలి

**కార్బన్ వ్యర్థాల అనర్థంపై తక్షణ అధ్యయనం**

**స్వచ్ఛ గాలి పీల్చడం పౌరుల ప్రాథమిక హక్కు**

**పొల్యూషన్ తీవ్రత గుర్తింపునకు "అమికస్ క్యూరి"**

**సుప్రీం కోర్టు ఆసక్తికర నిర్ణయం**

**అశ్వారావుపేట లోని ఓ ఫ్యాక్టరీపై ఫిర్యాదుకు సిద్ధం**

**పట్టణమంతా బూడిద బూడిద**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట పట్టణం కాలుష్యంతో అవస్థలు పడుతున్నది. ఓ ఫ్యాక్టరీ అనుక్షణం విడుదల చేస్తున్న డస్ట్ పౌరుల జీవితాలతో ఆటలాడుతున్నది. ఏ ఇంట్లో చూసినా అన్ని వస్తువులూ నాశనమవుతున్నాయి. ఇదివరకే చెప్పుకున్నట్లు మనుషులు కదలకుండా ఓ పావుగంట ఉంటే చాలు ఒంటినిండా అదే దుబ్బ. ఇక రాత్రిళ్ళు పార్క్ చేసే వాహనాలు తెల్లారేసరికి బుడిదలో పొర్లినట్టే కనిపిస్తాయి. ఎన్నో ఏళ్ళుగా ప్రజలంతా ఆందోళనలు చేస్తున్నారు. కానీ ఆ యాజమాన్యానికి చీమైనా కుట్టినట్లు ఉండదు. అన్నిరకాలుగా వాళ్ళు బలవంతులు. మమ్మల్ని ఎవరేం చేస్తారన్నట్లుగా చాలా పొగరుబోతుతనంతో విర్రవీగుతుంటారు. పొల్యూషన్ కంట్రోల్ అధికారులెవరైనా వచ్చి కాస్త పట్టించుకుని న్యాయం చేస్తారా అంటే అబ్బో వీళ్ళకీ వాళ్ళకీ మధ్య సంబంధాలు కాంక్రీట్ తో కట్టినట్లే. ఈ క్రమంలో పట్టణ ప్రజలు మళ్ళీ సంఘటితమవుతున్నారు. అసలు ఈ ఫ్యాక్టరీనుంచి గాల్లోకి వెలువడే వ్యర్థాలేమిటో.,వాటి అనర్థాలేమిటో తెలియపరచాలంటూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేస్తున్నారు. సరిగ్గా ఇదే సమయంలో అనూహ్యంగా భారత సుప్రీంకోర్టు దేశవ్యాప్త కాలుష్యం-దాని దుష్ప్రభావాలపై తక్షణ అధ్యయనానికి నడుం బిగించడం నిజంగా ముదావహం. పల్లె పట్టణాల్లోని పలు ఫ్యాక్టరీలు-అనేక ప్రాజెక్టుల అవసరాలకు అడవుల నరికివేత(ఫారెస్ట్ క్లియరెన్సెస్) తద్వారా ప్రజల ఆరోగ్యాలకు ఎదురవుతున్న సమస్యలపై అధ్యయనం చేయాలని, ప్రత్యేకంగా "లా రెగ్యులేషన్ కార్బన్ ఎమిషన్స్" మిటిగేట్ క్లైమేట్ అనే అంశాలపై ఈ తీవ్రతను అంచనా



వేయమని "అమికస్ క్యూరి" ని సుప్రీంకోర్టు 11.12. 2024 తేదీన నియమించింది. ఇందులో న్యాయ నిపుణులైన జయ్‌చీమ, సుధీర్‌మిశ్రా ల నేతృత్వంలో స్టడీ ఇప్పటికే మొదలయింది. కేంద్ర ప్రభుత్వ సీనియర్ ప్యానల్ న్యాయవాది స్వరూపమ చదుర్వేది కూడా ఇందులో సభ్యులు. ఈ బృందానికి దేశంలోని ఏదేని పట్టణాలు, పల్లెల్లో అక్కడి ఫ్యాక్టరీల వల్ల వాతావరణం పాడవుతూ తరచూ రోగాల బారిన పడుతుంటే ప్రతీ పౌరుడూ ఈ కమిటీకి ఫిర్యాదుచేసే సావకాశం ఉంటుంది. చిరునామా కోసం సుప్రీం వెబ్‌సైట్‌ని చూడవచ్చును. నేషనల్ క్లైమేట్ రికవరీ ప్లాన్ టు మిటిగేట్ గ్రీన్‌హౌస్ గ్యాస్ ఎమిషన్స్ వారు వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంమీద జస్టిస్ పమిడిఘంటం శ్రీనర్సింహ, మనోజ్‌మిశ్రాల ద్విసభ్య ధర్మాసనం ఈ నిర్ణయం ప్రకటించింది. కాగా 03.07.2024 తేదీన కూడా సుప్రీంకోర్టు పర్యావరణ పరిరక్షణకు మార్గదర్శకాలు విడుదల చేసింది. ఎంకె రంజిత్‌షా అదర్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా అదర్స్ కేసులోనూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్-21 ప్రకారం జీవించే హక్కు, ఆర్టికల్-14 ద్వారా సమన్యాయం పౌరుల ప్రాథమిక హక్కులు వీటిని పర్యావరణ కాలుష్యం హరిస్తే అందుకు తగిన విధంగా చట్టం స్పందించడం వంటి అంశాలు అందులో ఉన్నాయి.

**పొల్యూషన్ వారు స్పందించాలి**

ఎన్నేళ్ళుగానో పట్టణ ప్రజల ఆర్తనాదాలను పొల్యూషన్ కంట్రోల్ వారు పెద్దమనసుతో పరిశీలించాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రజలంతా ఈ విషయంలో సంఘటితమవుతున్నారు. పట్టణమంతా ఈ డస్ట్ ఎందుకు వస్తున్నది ? ఆ ఫ్యాక్టరీ విడుదల చేసే వ్యర్థాలవల్లనే ఈ గాలి కాలుష్యమా ? లేక ఇంకేదైనా ఉన్నదా ? పారిశ్రామిక అవసరాలకు భూగర్భ జలాల వినియోగానికి వీళ్ళకి ఎంతవరకూ అనుమతున్నాయి-ఎంత శక్తివంతమైన మోటార్లతో నీళ్ళు లాగేస్తున్నారు ? అనే ప్రాథమిక అంశాలపై పట్టణ పౌరుల సందేహాలను పొల్యూషన్ కంట్రోల్ అధికారులు నివృత్తి చేసి తీరాలి. సుప్రీంకోర్టు చెప్పినట్లుగా ప్రజలకు జీవించే హక్కు ఉంది కదా. పరిశ్రమలూ అవసరమే తద్వారా ఉపాధీ అనివార్యమే, అంతకుమించి పౌరుల ఆరోగ్యాలు ప్రధానం. ఈ స్టడీని మీరంతట మీరుగా మొదలెట్టినా సరే లేకపోతే ఎన్‌జీటి వారిని అదే సమయంలో సుప్రీం అమికస్‌క్యూరిని ప్రజలు ఆశ్రయించక తప్పని పరిస్థితి ఎదురవుతుంది. అక్కడిదాకా తెచ్చుకోకుండా ఉంటేనే మంచిది.

# రాష్ట్ర హద్దులు దాటి..
# అక్రమ చౌరబాటు

**ఆంధ్రా భూస్వాములకు తెలంగాణా పాస్ పుస్తకాలు**

**ఓ తహశీల్దార్ బరి తెగింపు**

**సాగునీటి వనరుని నిలువునా మింగేశారు**

**ఇరిగేషన్-రెవెన్యూలు కళ్ళుమూసుకున్నాయి**

**ఈ దౌర్జన్యాన్ని అడ్డుకునేవారే లేరా**

**నీటిపారుదల డిఈఈ రొటీన్ డైలాగ్**

**ఆందోళనకు సిద్ధమౌతున్న స్థానిక ప్రజలు**

**సత్తుపల్లి-ప్రభాతవార్త**

పూర్వం సత్తుపల్లిని ఏలి డబ్బు సంచులు పట్టుకుపోయిన ఓ తహశీల్దార్ తలలు తీసి తలలు పెట్టేస్తాడని ప్రతీతి. అతనిపై చాలా ఫిర్యాదులు కుప్పలు తెప్పలుగా పేరుకున్నాయి. ఇదే క్రమంలో ఇప్పుడు మరో దాష్టీకం వెలుగు చూసింది. అది అలాంటిదిలాంటిది కాదు. ఏకంగా అంతర్రాష్ట్ర సరిహద్దుల్నే చెరిపేశాడామహానుభావుడు. సత్తుపల్లి మండలం పాకలగూడెం సమీపంలోని సత్యనారాయణపురం తెలంగాణా. అలానే దీనికి అవతల చింతంపల్లి అనే గ్రామం ఉంటుంది. అది ఏపిలోంది. ఈరెండు గ్రామాల



ఆక్రమణ గురైన ఎనుక కుంట చెరువు

వ్యవసాయ భూముల సరిహద్దులు ఆనుకుని ఉండటం సహజమే కదా. ఇదే సావకాశంగా తీసుకుని ఆ తహశీల్దార్ సార్ ఆంధ్ర రాష్ట్ర రైతులకు మన తెలంగాణా భూభాగంలో ఏకంగా పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసేశాడు. పైగా ఇదంతా వేనుకకుంట చెరువు లోతట్టు. సర్వే నెంబర్: 133 లోగల ఈ సాగునీటి వనరుకి అధికారిక కేటాయింపు 36 ఎకరాల భూవిస్తీర్ణం. సదరు తహశీల్దార్ పుణ్యమాని 31 ఎకరాలకు రాజమార్గంలో పట్టాలిచ్చేయగా, ఇక ప్రస్తుతం చెరువుకి మిగిలింది ఐదేవెదెకరాలు. మరీ ఇంత బరితెగింపా. వీళ్ళని అడ్డుకునే యంత్రాంగం లేకపోవడం వల్లనే కదా ఇదంతా. ఇక ఇక్కడినుంచి సాగునీరెలా పారుతుంది, పంటలెలా పండుతాయి. గడచిన ఏడెనిమిదేళ్ళుగా ఈ దురాక్రమణ తంతు సాగుతున్నది. ఆయకట్టు రైతులు అడ్డుకుంటారు కానీ పట్టించుకునే నాథుడే ఉండడు. వీళ్ళ మాత్రం ఎంతకని పోరాటం చేస్తారు. శ్మశాన వాటికలు ఆక్రమించేస్తారు. దర్జాగా లోతట్టులో వ్యవసాయ బోర్లు వేసేస్తారు.

కబ్జా చేసి చెరువులో బోరు వేసి పంట పండిస్తున్న ఆక్రమదారుడు



విద్యుత్‌శాఖ వారు అగ్రికల్చర్ కనెక్షన్లు ఇస్తారు. పామాయిల్ వంటి దీర్ఘకాలిక పంటలతో పాటు స్వల్పకాలిక మొక్కజొన్న ఇత్యాది సాగు ముమ్మరంగా సాగుతుంది. మొక్కుబడిగా ఇదివరకోనాటు పామాయిల్ వేయరాదని మాత్రం అధికారులు సున్నితంగా మందలించారు తప్ప, కఠిన చర్యలు లేకపోవడంతో మితిమీరిపోతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, రెవెన్యూ-ఇరిగేషన్ ఆధ్వర్యంలో జాయింట్ సర్వే చేయించి, చెరువు హద్దులు ఖరారు చేసి, దొంగ పాస్‌పుస్తకాల భరతం పట్టాలని ఆయకట్టు రైతులంతా విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఇరిగేషన్ రొటీన్ డైలాగ్**

ఈసమస్యపై ఇరిగేషన్ డిఈఈ మరియన్న వివరణ ఇస్తూ జాయింట్ సర్వేకోసం పై అధికారులకు విన్నవించామంటూ రొటీన్ డైలాగ్ చెప్పారు. రొటీన్ అనే పదాన్ని ఎందుకు వాడాల్సి వచ్చిందంటే.,ఈయన ఈ విషయాన్ని తనపై అధికారులకు చెప్పి ఎన్ని రోజులయింది ? వాళ్ళు ఈషణ్మాత్రమైనా స్పందించారా ? సమస్య దశాబ్దకాలంగా నలుగుతుంటే ఇరిగేషన్‌కి ఇప్పటిదాకా జాయింట్ సర్వే చేయాలని ఎందుకు అనిపించలేదు ? పోనీ ఇప్పటికైనా కాస్త మంచి ఆలోచన వచ్చిందే అనుకుందాం..ఆ సర్వే ఏదో ఎప్పటిలోగా చేస్తారు ? మళ్ళీ మరో ఏడాదికో ఏణ్ణార్థానికో డిఈఈ ఇలానే స్పందించవరని గ్యారంటీ ఏంటి ? ఇవి మాప్రశ్నలు కావు. దయచేసి అపార్థం చేసుకోవద్దు. ఆయకట్టు రైతుల ఆవేదన.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ లక్ష్యం



*కారేపల్లి,డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*

అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారుమండల కేంద్రమైన కారేపల్లి ఎస్ ఎన్ గార్డెన్ యందు వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు 108 అంబులెన్స్ జండా ఊపి ప్రారంభించారు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అందజేశారు అదేవిధంగా కారేపల్లి మండల కేంద్రమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 ను లాంచనంగా జండా ఊపి ప్రారంభించారు.అనంతరం వైఎస్ఎన్ గార్డెన్ లో మండల తాసిల్దార్ అధ్యక్షతన నిర్వహించిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను (84 చెక్కులకు గాను 84,9744 రూ) లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని,మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం,మేధస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి,నూతన డైట్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు.ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు,తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.పిల్లలు బాగా చదువుకొని విజయం సాధించాలని,విద్యార్థులు విజయం సాధిస్తే ప్రభుత్వం చాలా సంతోష పడుతుందని అన్నారు.పిల్లలకు అందించే పౌష్టికాహారం,పాఠశాలల్లో ఉన్న మౌళిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెనూ ప్రారంభం

*కారేపల్లి: డిసెంబర్ 14 (ప్రభాతవార్త)*




రాష్ట్రప్రభుత్వం పెంచిన డైట్ మెనూ శనివారం అమలులోకి వచ్చిన క్రమంలో సింగరేణి మండలంలో శనివారం మండల అధికారులు. వసతి గృహాలలో కొత్త మెనూను హాస్టల్ బాట కార్యక్రమానికి అధికారులు హాజరై ప్రారంభించారు. కారేపల్లి మండలం గిరిజన బాలికల ఆశ్రమపాఠశాల గేటుకారేపల్లి ని మండల స్పెషల్ ఆఫీసర్ అయిన జిల్లా సహకార అధికారి గంగాధర్ ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో ఎంపీడీవో జి సురేందర్ లు సందర్శించారు. వసతి గృహంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశంను నిర్వహించారు. ఈసందర్భంగా డీసీవో గంగాధర్ మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యారుల ప్రగతిని వారి తల్లిదండ్రులు తెలుకోవాలన్నారు. వసతి గృహంలో వసతులు, మెనూ అమలు వంటి వాటిని తల్లిదండ్రులు గమనించటం ద్వారా పిల్లలకు నాణ్యమైన ఆహారం, విద్య అందుతుందన్నారు. అనంతరం విద్యారులు చేసిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. మైనార్టీ గురుకులంను సందర్శించిన డీసీవో మెనూ అమలు, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో ఏఈఓలు కిషోర్, ఎం.రాజశేఖర్, ఎపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సహకారంతో మిషికాస్ చారిటీ ట్రస్ట్ ప్రారంభం

## వేతనంలో సగం సేవా సంస్థకు ఫౌండర్ ప్రవీణ్ కుమార్

*కారేపల్లి డిసెంబర్ 14(ప్రభాతవార్త)*

నేటి సమాజంలో తల్లిదండ్రుల ఆస్తుల పంపకం ,వారసత్వ వివాదాలు, తల్లిదండ్రులకు సహకరించని తనయులను చూస్తున్నాం. దీనికి భిన్నంగా తల్లిదండ్రుల కష్టంతో పిల్లలను ఉన్నత స్థానంలోనికి తీసుకువచ్చి నలుగురికి సహాయపడాలని తండ్రి ఆశయాన్ని నెరవేర్చే క్రమంలో తనయులు కుటుంబ సభ్యులు సంఘటితమై చారిటీ ట్రస్టు ఏర్పాటు చేయడంతో పాటు సమాజానికి తమ వంతు సహకారం అందించాలనే సంకల్పంతో మిషికాస్ చారిటీ ట్రస్టు ప్రారంభించిన వైనమిది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.సింగరేణి కాలరీస్ కార్మికుడైన వాంకుడోత్ గోబ్రియ లక్ష్యం నెరవేర్చటానికి కుమారులు ఇరువురు కుటుంబ సభ్యులు సంయుక్తంగా మిషిక చారిటీ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ ఫౌండర్



వాంకుడోత్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కారేపల్లికి చెందిన ప్రవీణ్‌కుమార్ శనివారం తమ కుమార్తె మిషిక పుట్టిన రోజు పురస్కరించుకొని సంస్థకు సంబంధించి బ్రోచర్‌ను మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్ చేతుల మీదిగా విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో సంస్థ కార్యక్రమాలను వివరించారు. చండీగర్ లో సోషల్ సైన్స్ మేనేజ్‌మెంట్ రిసెర్చ్ సైంటిస్ట్ పని చేస్తున్న తన వేతనంలో సగం సోషల్ సర్వీస్‌కు వినియోగించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తనతో పాటు తన ధర్మపత్ని చ్వెని లోని కేవీ విద్యానికేతన్ ఉపాధ్యాయురాలు సుభద్ర, సోదరుడు వాంకుడోత్ కృష్ణలు సైతం భాగస్వాములుగా ఉండి వారి వంతుగా వారి వేతనంలో సగం చారిటీ ట్రస్ట్‌కు వినియోగించనున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్నా, డబ్బులేక ఉన్నత చదువులు కొనసాగించలేక పోయినా తమ సంస్థ దృష్టికి తీసుకవస్తే సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కారేపల్లి మండలం కొత్తతండాకు చెందిన యువతి ఎంబీబీఎస్ డెంటల్‌లో సీటు సాధించినా పేదరాలు కావటం ఫీజు ఇబ్బందు పడిరదన్నారు. ఆమెకు రూ.40వేలు ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. ఇతరుల వద్ద నుండి ఎలాంటి డోనేషన్లుతీసుకోకుండా తమ కుటుంబ సభ్యుల సంపాద్జనతోనే మిషిక ట్రస్ట్‌ను నడపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర కాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్, క్లెవ్ జిల్లా ఇంచార్జీ బానోత్ బాలునాయక్, ప్రముఖ రియల్టర్ మదగాని వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యులు వాంకుడోత్ కృష్ణ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు బంగారు రాజదండం బహూకరణ

భద్రాచలంకల్చరల్,ప్రభాతవార్త :





భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి శనివారం కలకత్తా రాష్ట్రానికి చెందిన శ్రీసద్గురుమధుసూదన్ సాయి గ్లోబల్ హ్యూమానిటరైన్ మిషన్ ఫౌండర్, స్పిరిచ్వల్ లీడర్ సద్గురు మధుసూదన్ సాయి అనే భక్తుడు 114.65 గ్రాముల బరువైన రూ.10.70లక్షల విలువ గల బంగారు రాజదండంను సమర్పించారు. ఈ రాజదండంను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చకస్వాములు రాజదండంకు సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి స్వీకరించారు. ఈ సందర్భంగా సద్గురు మధుసూదన్ సాయి దేవస్థాన అధికారులు దర్శన ఏర్పాట్లను గావించారు. దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా ఈవోఎల్.రమాదేవి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈవో ఎల్.రమాదేవి మాట్లాడుతూ ... ప్రతి సంవత్సరం శ్రీరామనవమి కళ్యాణ మహోస్తవం అనంతరం శ్రీరామపట్టాభిషేకం మహోత్సవంలోరాజలాంఛనాల్లో భాగంగా ఈ రాజదండాన్ని స్వామి వారికి అలంకరించనున్నట్లు తెలియజేశారు. ఇప్పటి వరకు స్వామి వారికి వెండి రాజదండంను ఉపయోగించడం జరిగిందని, ఇక నుంచి బంగారు రాజదండం అలంకరించడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.

## నూతన డైట్‌మెనూను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం

**భద్రాచలం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పెంచిన డైట్ మెనూను శనివారం గిరిజన గురుకులంలో, పలు ఆశ్రమ పాఠశాల, కళాశాలలో భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. అదేవిధంగా పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్, స్టూడెంట్స్ తో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఐదవ తరగతి నుంచి పీజీ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు అన్ని సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్ లో డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు గతంలో ఉన్నదానికంటే ప్రస్తుత ప్రభుత్వం 40 శాతం పెంచిందని, ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నార. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో సంక్షేమ స్కూల్స్,హాస్టల్స్ మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పిల్లలకు పౌష్టికాహారం అందుతుందని వెల్లడించారు. అన్ని పాఠశాలలో,కళాశాలలో విద్యాపరంగా పిల్లల అభివృద్ధికి టీచర్లు, లెక్చరర్లు పాటుపడాలని, ఉన్నత విద్యా ప్రమాణాలు పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకుల యూ.ఆర్.జె.సి ప్రిన్సిపాల్ ఎస్.రమాదేవి, సి.ఓ.ఈ ప్రిన్సిపాల్ సుమలత, గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ తెల్లం నరేష్, సభ్యులు, పాఠశాల,కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినిలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాదంలో ఆశావర్కర్‌కు చెందిన పూరిల్లు దగ్ధం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని ఆర్లగూడెం గ్రామంలో ఆశావర్కర్‌గా పని చేస్తున్న ఈశ్వరికి చెందిన పూరిల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి పూరింటికి నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమైంది. ఈ అగ్ని ప్రమాదంలో ఇంట్లో ఉన్న సామాగ్రి వస్తువులు దుస్తులు నిత్యావసర సరుకులు అగ్నికి ఆహుతి అయ్యాయి అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో ఆశా వర్కర్ ఈశ్వరి విధుల్లో భాగంగా డెలివరీ కేసును తీసుకొని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వెళ్ళింది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ అగ్ని ప్రమాదం సంభవించడంతో ఇంట్లో ఉన్న సామగ్రి మొత్తం పూర్తిగా దగ్ధమై ఆ కుటుంబం నిరాశ్రులయ్యారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి ఆ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళు

-పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ

-పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**సారపాక, ప్రభాతవార్త :** దివ్యాంగులకు, ఒంటరి మహిళకు నిరుపేదలైన వారికి మొదటి ప్రాధాన్యమిస్తూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల పరిధిలోని సారపాక పట్టణంలో పలు ప్రాంతాలలో నిర్మించిన పలు సిసి రోడ్లు సుమారు 60 లక్షల విలువగల రోడ్లను ఆయన ప్రారంభించారు, అనంతరం తాళ్ల గొమ్మూరు పంచాయతీలోని ఐటిసి సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించిన బస్ షెల్టర్ ను ప్రారంభించారు. అనంతరం సారపాక పట్టణ ప్రజలు లో వోల్టేజీ సమస్యలతో ప్రతిరోజు ఇబ్బంది పడుతుండగా సుమారు 20 లక్షల రూపాయల విలువతో 160 కె.వి రెండు ట్రాన్స్ఫరాలను ఏర్పాటు చేయడంతో వాటిని ప్రారంభించారు. అనంతరం ముసలమడుగు బస్టాండ్ ప్రాంతంలో ఐటిసి నిర్మించిన బస్సు షెల్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సారపాక పట్టణ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పలు కాలనీల లో సిసి రోడ్లు నిర్మాణం, విద్యుత్తు లో లో వోల్టేజీ సమస్యను అధిగమించటానికి ట్రాన్స్ఫార్మర్లు అనేకం మోలిక సదుపాయాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే అధిగమించామన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అందుకోసం పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తీసుకువచ్చి అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వంగా కొనసాగుతూ ముందుకెళ్తుందన్నారు. సారపాక పట్టణ ప్రాంతంలో డ్రైనేజీ, గ్రావెల్ రోడ్లు, అక్కడక్కడ మిగిలిపోయిన సిసి రోడ్లను త్వరలో పూర్తి చేసి సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పరిపాలన పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా తన క్యాంపు కార్యాలయంలో వచ్చి సమస్యని విన్నవించుకోవాలని ఎలాంటి మధ్య వ్యక్తులను కలవద్దని నేరుగా తనని సంప్రదించాలని సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు తెలుసుకుని తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయిస్తానని ఎవరైనా చెప్పి డబ్బులు అడిగితే అలాంటి వారి మాటలు నమ్మవద్దని అన్నారు. అలా మాటలు చెప్పే వారి వివరాలు తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ డి ఈ వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, పినపాక బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి బెల్లంకొండ రామారావు, కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, బెల్లంకొండ వాసు, చంటి, డాక్టర్ లాలయ్య, పోతిరెడ్డి వెంకటేష్ రెడ్డి, బాదం రమేష్ రెడ్డి, ఇంగువ రమేష్, బూర్గం పహాడ్ పట్టణ అధ్యక్షులు మంద నాగరాజు, చల్లా వెంకటనారాయణ, పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కైపు శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, భజన ప్రసాద్, వీరారెడ్డి, బిసి నాయకులు చిప్ప రాజు , దాసరి సాంబ, రహీం ఖాన్, దుర్గారావు, కాటం వెంకట్రామిరెడ్డి ,మండల మహిళా అధ్యక్షురాలు గోనె రేణుక, మహిళా నాయకులు, యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌కలెక్టర్ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి- జీఎస్‌పీ



**చర్ల, ప్రభాతవార్త :** కుదునూరు, దేవరపల్లి మధ్య ఉన్న పోడుల విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం ఏర్పడగా అప్పటి భద్రాచలం సబ్ కలెక్టర్ 2008లో 145 సెక్షన్ విధించారని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ గుర్తుచేశారు. శనివారం మండలం కేంద్రంలో సంఘ సమావేశం జరగగా పాయం సత్యనారాయణ మాట్లాడుతూ ... కుదునూరు గ్రామంలోని ఆదివాసీలకు చెందిన పోడుభూమిని కొందరు గిరిజనేతరులు ఆక్రమించి, గొడవలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించగా, బాధిత గిరిజనులు సబ్‌కలెక్టర్‌ను ఆశ్రయించడంతో 2008లో 145 సెక్షన్ విధించారని అన్నారు. కానీ సదరు గిరిజనేతరులు నాట్లు వేయడానికి బ్లేడ్ ట్రాక్టర్లతో చదును చేపిస్తున్నారని వాపోయారు. గిరిజన గ్రామంలో ఆదివాసీలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఆదేశాలను ఉల్లఘించిన వారిపై చట్టపరమైన శిక్షలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సోయం మంగవేణి, కారం రాధా, కారం మల్లయ్య సోడి భద్రయ్య, కారం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతోపాటు పౌష్టిక ఆహారం అందించాలి

పెంచిన మెస్ చార్జీలు కొత్త డైట్ మెనూ ప్రారంభించిన పాయం

**బూర్గంపాడు ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వసతి , గురుకుల వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే లక్ష్యంగా నూతన మెనూ అందుబాటులోకి తీసుకొచ్చామని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని ఉప్పుసాక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల లో నిర్వహించిన డైట్ మెనూ శనివారం ప్రారంభించారు. ముందుగా పాఠశాల ఆవరణలోని సరస్వతీదేవి విగ్రహానికి,మహాత్మా గాంధీ విగ్రహానికి,సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు కొబ్బరికాయలు కొట్టి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన డైట్ ను అందుబాటులోకి తెచ్చారని అన్నారు. వసతి గృహాల్లో గురుకులాల్లో చదువుకునే విద్యార్థులకు డైట్ లో అనేక మార్పులు చేస్తూ బలవర్ధకమైన ఆహారం అందించేందుకు మిస్ చార్జీలను పెంచిందని పెంచిన మెస్చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని సూచించారు .అనేక గ్రామాల నుంచి వచ్చి చదువుకునే విద్యార్థులకు హాస్టల్ వసతులను దృష్టిలో పెట్టుకుని డైట్ మెనూ ప్రారంభించిందని విద్యార్థుల తల్లిదండ్రులు మీ బిడ్డలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని మీ బిడ్డలు ఉన్నత చదువు చదివి రేపటి భవిష్యత్తుకు అనేక రంగాలలో ఉద్యోగాలు సాధించి దేశానికి కుటుంబానికి ఆదర్శంగా నిలవాలని తెలియజేశారు . ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతి ఒకటి అమలు చేస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలపై మొయ్యలేని భారాన్ని మోపి రాష్ట్రంపై ఆర్థిక భారాన్ని పెంచిందని విమర్శించారు . అనంతరం ఎన్ సిసి విద్యార్థికి గోల్డ్ మెడల్ అందజేశారు అనంతరం విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో హాస్టల్లో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి , ఎంపీ ఓ సునీల్ శర్మ, పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, మాజీ సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు , ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

